ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

**వేములవాడ, అక్టోబర్22 :** కార్తీక మాసం కావడంతో వేములవాడ రాజన్నకు భక్తుల తాడికి విపరీతంగా పెరిగింది. అయితే ఉదయం నుంచి స్వామివారికి మొక్కులు చెల్లించుకునే క్రమంలో తలనీలాలు సమర్పించుకొని దర్శనానికి రాగా బంద్ చేసినట్లుగా భద్రతా సిబ్బంది వెల్లడించడంతో భక్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, వరంగల్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చాలా ప్రాంతాల నుంచి వచ్చామని భక్తులు వెల్లడించారు. ఉదయం స్వామివారికి అభిషేకం చేసుకునే భక్తులకు మాత్రం అనుమతినివ్వగా భక్తుల సంఖ్య పెరిగిపోతుండడంతో ఆలయంలో రేకుల షెడ్డు తొలగించే పనుల్లో భాగంగా బంద్ చేసినట్లుగా ఆలయ అధికారులు వెల్లడించారు. ప్రచార సాధనాలు పెరిగాయని, ముందస్తు సమాచారం ఇచ్చి ఆలయాన్ని మూసివేస్తే బాగుంటుంది కదా అని భక్తులు

➢ 2వ పేజీలో..

THURSDAY 23RD OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 202 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 23 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 202 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## తెలంగాణ రవాణా చెక్
# పోస్టుల ఎత్తివేత

- సిఎం ఆదేశాలతో తక్షణ చర్యలు
- ఆగమేఘాలమీద రవాణా శాఖ నిర్ణయం
- నంబర్ ప్లేట్ రికగ్నేషన్ అమలు



**హైదరాబాద్, అక్టోబర్22 :** (అక్షరం న్యూస్)
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రహదారులపై ఉన్న రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంచలన ఆదేశాలిచ్చారు. దీంతో తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సాయంత్రం 5 గంటల్లోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం రేవంత్ ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఆకస్మిక, తక్షణ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించు కోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. అలాగే చెక్ పోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని హుకుం జారీ చేశారు. అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన రవాణాశాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి రవాణా అవుతోంది. కొందరు అధికారులు ప్రైవేటు సిబ్బందిని పెట్టుకుని యథేచ్ఛగా అక్రమ వసూళ్లు కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని రవాణాశాఖ చెక్‌పోస్టులను రద్దు చేస్తూ జులై ఆఖరి వారంలోనే రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం

➢ మిగతా 2వ పేజీలో..

## నేడు తెలంగాణ
# కేబినేట్ భేటీ

**బీసీ రిజర్వేషన్లు..స్థానిక ఎన్నికలపై చర్చ.. కీలక నీర్ణయాలు తీసుకునే అవకాశం**

**హైదరాబాద్, అక్టోబర్22** (అక్షరం న్యూస్)
తెలంగాణ మంత్రి వర్గంసీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాయలంలో సమావేశం కానుంది. మధ్యాహ్నం 2 గంటలకు సచివాలయ ంలో ఈ సమావేశం జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై కేబినెట్ చర్చించనుంది. దీంతో ఇటీవల భేటీలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధన ఆర్డినెన్సుకు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. అలాగే, ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులు, ఎస్ఆర్ఎస్పి రెండో దశకు రాంరెడ్డి దామోదర రెడ్డి పేరు, కాళేశ్వరం

➢ మిగతా 2వ పేజిలో..

# సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు


**అధికారులతో సమీక్షించిన గిరిజన శాఖ కార్యదర్శి**

**హైదరాబాద్, అక్టోబర్22 :** (అక్షరం న్యూస్)
మేడారం మహాజాతర ఏర్పాట్లపై సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. మేడారం జాతరకి గిరిజన సంక్షేమ శాఖ రూ. 150.00 కోట్లు మంజూరు చేయగా అందులో రూ. 90.00 కోట్లు సివిల్ వర్క్స్ కు, రూ. 60.00 నాన్ సివిల్ వర్క్స్ కు ఉద్దేశించారు. ఈ సమావేశంలో సివిల్ వర్క్స్ స్టేటస్, నాన్ సివిల్ వర్క్స్ యాక్షన్ ఎ÷-లాన్ మీద సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సబ్యసాచి ఘోష్ ములుగు జిల్లా కలెక్టర్ శ్రీ దివాకర్ గారితో కలిసి మాట్లాడుతూ మేడారం జాతర ఏర్పాట్లను మొత్తం 8 జోన్లు, 31 సెక్టార్లుగా విభజించినట్లు తెలిపారు. జోన్?3 జంపన్న వాగు ప్రాంతంగా నిర్ణయించబడింది. జాతర సమయంలో 10 నుండి 12 వేలమంది పోలీసు సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. ప్రతి జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్ను నియమించనున్నారు. 24

➢ మిగతా 2వ పేజిలో..

## రవాణాశాఖలో ఎఐ
# సాంకేతికత అమలు

- షోరూముల్లోనే వాహన రిజిస్ట్రేషన్ల పరిశీలన
- ఢిల్లీ కాలుష్యం దృష్ట్యా హైదరాబాద్‌పై ప్రత్యేక దృష్టి
- అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, అక్టోబర్22 :** ఢిల్లీలో కాలుష్యం ఎలా ఉందో అందరం చూస్తూనే ఉన్నామని.. అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ప్రణాళికలు చేపట్టినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రవాణాశాఖ కార్యాలయాల్లో మధ్యవర్తులు లేకుండా చేస్తాం. ఈ శాఖలో ఏఐ వినియోగాన్ని మరింత పెంచాలని నిర్ణయించాం. ఎలక్ట్రిక్ వాహనాలపై రూ.577 కోట్ల పన్ను మినహాయింపు ఇచ్చాం. దీంతో ఆ వాహనాల విక్రయాలు 0.03 శాతం నుంచి 1.30 శాతానికి పెరిగాయి. వాహన సారథి పోర్టల్‌ను పూర్తిగా అందుబాటులోకి తెచ్చాం. రాష్ట్రంలో వాహనాల సంఖ్య 1.70 కోట్లకు చేరింది. షోరూమ్‌లోనే వాహనాల రిజిస్ట్రేషన్ చేసే అంశంపై ఆలోచన చేస్తున్నాం. ప్రజలు సహకరిస్తేనే.. ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందని మంత్రి పొన్నం అన్నారు. ఇకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రాన్స్‌పోర్ట్ చెక్‌పోస్టులను తక్షణమే మూసివేస్తున్నట్లు రాష్ట్ర

➢ మిగతా 2వ పేజిలో..

## ఆరువేలు తగ్గిన
# బంగారం ధర

**అంతర్జాతీయ పరిణామాలతో తగ్గుదల**



**హైదరాబాద్, అక్టోబర్22** రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్న బంగారం బుధవారం భారీ తగ్గుదలను నమోదు చేసింది. ఒక్క రోజులోనే ఆరు వేల రూపాయలు తగ్గింది. హైదరాబాద్‌లో బులియన్ మార్కెట్‌లో 24 క్యారెటర్ల పది గ్రాముల బంగారం ధర బుధవారం ఉదయం రూ.1, 27, 200కు చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 16, 600కి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో మంగళవారం ఔన్స్ (31.10 గ్రాములు) ధర తగ్గడం వల్లే బంగారం ధరల తగ్గుదలకు కారణంగా కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ల బంగారం ధరం ఏకంగా 245 డాలర్లు క్షీణించింది. 4097 డాలర్లకు దిగి వచ్చింది. మరోవైపు వెండి కూడా ఔన్స్ ధర 3.9 డాలర్లు తగ్గి 48.39 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వెండి ధరలు కిలోకు దాదాపు రూ.2 వేలు తగ్గి రూ.1.80 లక్షలకు చేరుకున్నాయి. 2013 తర్వాత ఈ రెండు లోహాలు ఒక్క రోజులో ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. ఈ రెండు లోహాలు గరిష్టాలకు చేరువు కావడం, అంతర్జాతీయంగా డాలర్ తిరిగి బలోపేతం కావడం, పలు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లబడడం అంతర్జాతీయ విపణిలో బంగారం ధర పతనానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. మంగళవారంతో

➢ మిగతా 2వ పేజిలో..

## గాలి మాటలతో
# ఎంతకాలం మోసం

- మాటలు ఘనం..పాలన ఆచరణలో శూన్యం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,అక్టోబర్22** (అక్షరం న్యూస్)
రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనలు ఘనంగా ఉన్నప్పటికీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. గాలి మాటలతో ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం నియమించిన స్కావెంజర్లకు 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుమాలిన చర్య అని హరీష్ రావు పేర్కొన్నారు. చిన్న ఉద్యోగుల శ్రమను, కష్టాన్ని గౌరవించడం సర్కార్‌కు ఎందుకు సాధ్యం కాకపోతుందో విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ పాలనలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు బెనిఫిట్స్ కోసం, స్కావెంజర్లు వేతనాల కోసం నెలలుగా ఎదురుచూస్తూ నరకయాతన అనుభవిస్తున్నారని హరీష్ రావు తెలిపారు. ఈ పరిస్థితి ద్వారా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగుల హక్కులు మానసికంగా హానికరంగా ఎదురవుతున్నాయని

➢ మిగతా 2వ పేజిలో..

## జంటజలాశయాలకు వరదనీరు

### రెండు గేట్లు ఎత్తి నీటి విడుదల

**హైదరాబాద్, అక్టోబర్22 :** జంట జలాశయాలు మరోమారు నిండుకుండల్లా కళకళలాడుతున్నాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలు మరోసారి నిండాయి. వికారాబాద్, తాండూర్, మోమిన్?పేట, మొయినాబాద్ పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో భారీగా ఇన్ ఎ÷-లో వస్తున్నది. వరద ఉధృతి పెరగడంతో గేట్లు తెరిచి దిగువకు మూసీలోకి నీటిని వదులుతున్నారు. ఈ జలాశయాలకు సంబంధించి రెండు గేట్లను పైకి ఎత్తారు జలమండలి అధికారులు. జలాశయాల గేట్లను ఎత్తి నీటిని మూసిలోకి వదిలిపెడుతున్నారు. హిమాయత్ సాగర్ రెండు గేట్లు ఎత్తి 1365 క్యూసెక్కుల నీటిని, ఉస్మాన్ సాగర్ నుంచి రెండు గేట్లు ఎత్తి 460 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,763.35, ఉస్మాన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,789.8 అడుగులు ఉన్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.

## మూసారాంబాగ్ పాత వంతెన కూల్చివేత

### వాహనరాకపోకలకు సురక్షితం కాదని నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబర్22 :**
మూసారాంబాగ్ పాత బ్రిడ్జి ప్రస్థానం ఇక ముగిసింది. ఇక్కడ ఇప్పటికే ఓవైపు కొత్త బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతుండగా, పాత బ్రిడ్జి ఇటీవల వచ్చిన భారీ వరదలకు కోతకు గురైంది. దీంతో పటిష్టను పరిశీలించిన జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు వాహనాల రాకపోకలకు బ్రిడ్జి సురక్షితం కాదని తేల్చారు. దీంతో మూసారాంబాగ్ బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు జీహెచ్ఎంసీ అధికారులు. నూతన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగానే పాత బ్రిడ్జిని కూల్చి వేస్తున్నారు అధికారులు . అంబర్ పేట నుంచి దిల్ సుఖ్ నగర్ వెళ్లేందుకు వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక బ్రిడ్జిపై నుంచి వెళ్లవలెను. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఇప్పటికే కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చిలోపు కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని, అప్పటివరకు రాకపోకలు పూర్తిగా నిలిపివేయాలని నిర్ణయించారు. మొన్నటి వరదలతో ఈ పనులను వెంటనే పూర్తి చేయాలని టా÷-గ్గ్÷ట్ పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పనులు పూర్తయితే వరదలు వచ్చిన సమయంలో వాహనదారులకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు.

# కూటమి వచ్చాక పెట్టుబడుల వెల్లువ

### 5వరకు ఇళ్లకు దరఖాస్తులకు అవకాశం

### గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి

**అమరావతి, అక్టోబర్22 :** కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రానికి రూ.7.65 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి అన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా 7.28 లక్షల ఉద్యోగాలను కల్పించినట్లు తెలిపారు. అమరావతిలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు పట్టణ ప్రాంతాల్లో 50 వేల ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మరిన్ని ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. అర్బన్ ప్రాంతాల్లో వచ్చే నెల 5 వరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కోసం సర్వే చేపడుతున్నాం. పట్టణాల్లో ఇళ్లు లేని పేదలు వచ్చేనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 'ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు ఆర్టీజీఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై 75.1 శాతం ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారని సర్వేలో తేలింది. ఇప్రభుత్వంలో ఎక్కడైనా, ఏదైనా తప్పు జరిగినప్పుడు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనడంలో తప్పులేదు. కొన్ని పత్రికలు కావాలనే తప్పుడు రాతలు రాస్తున్నాయి. ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో పీపీపీ విధానం అమలుపై వైకాపా నిరసనలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని మంత్రి పార్థసారథి అన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

### కోదండరామ్ మద్దతు కోరిన పిసిసి చీఫ్

**హైదరాబాద్, అక్టోబర్22 :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక నేపథ్యంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ఈ క్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం తెలంగాణ జన సమితి (టీజేఎస్) కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండ రామ్‌ను కలిశారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలన్న అంశంపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. కోదండరామ్‌తో జరిగిన సమావేశం అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆవిర్భావంలో కోదండరామ్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఆయన నిస్వార్థంగా, నిజాయితీతో రాష్ట్ర సాధన కోసం కృషి చేశారని గుర్తుచేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలా నిరంకుశంగా మారిందో అందరికీ తెలుసని మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఆ పాలన నుంచి విముక్తి కోసం కాంగ్రెస్, టీజేఎస్ సహా ప్రజాసంఘాలన్నీ కలిసి 2023 ఎన్నికల్లో పోరాడిన విషయాన్ని గుర్తు చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో టీజేఎస్ సహకారం ఎంతో విలువైనది. దాన్ని మేము ఎప్పటికీ మరవం,' అని తెలిపారు. ఉద్యోగ నియామక రూపకల్పనలో కోదండరామ్ సలహాలు, సూచనలు ఎంతో విలువైనవని మహేష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కొనసాగుతుందని హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో యువ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీజేఎస్‌ను కోరారు. సీపీఐ, సీపీఎం, ఏఐఎంఐఎం మాదిరిగా టీజేఏసీ మద్దతు కూడా కోరినట్లు తెలిపారు. ఇక బీజేపీ నేతలపై తీవ్రంగా విరుచుకుపడ్డ ఆయన? 'కేంద్రమంత్రి స్థాయిలో ఉన్న బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో తనకే అర్థమవుతున్నదా? మత విద్వేషాలు రెచ్చగొట్టి, సెంటిమెంట్లు రాజేసి లబ్ది పొందాలన్నదే బీజేపీ పన్నాగం,' అని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మతవాద శక్తులకు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిత్రపక్షాలతో ఇచ్చిన మాటను కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన కొనసాగుతుందని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## తెలంగాణ రవాణా చెక్ పోస్టుల ఎత్తివేత

**మొదటిపేజీ తరువాయి..** తీసుకుంది. నెలరోజులు ఆలస్యంగా జీఓ జారీ అయ్యింది. ఉత్తర్వులు వచ్చి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా చెక్‌పోస్టులను ఇంకా తొలగించలేదు. జీఎస్టీ అమల్లోకి వచ్చాక చెక్‌పోస్టుల అవసరం దాదాపుగా తగ్గింది. కేంద్రం సూచనల మేరకు దేశంలోని అనేక రాష్ట్రాలుసంవత్సరాల క్రితమే చెక్‌పోస్టులను రద్దు చేశాయి. కానీ తెలంగాణలో కొనసాగుతున్నాయి. ఏడాదిన్నర క్రితమే తెలంగాణలో చెక్‌పోస్టుల రద్దుకు రవాణాశాఖ నిర్ణయం తీసుకున్నా.. కొందరు అధికారుల బలమైన ఒత్తిళ్ల కారణంగా ఇన్నాళ్లు ఆ నిర్ణయం వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు రెండు నెలల క్రితం జీఓ జారీ అయినా అవినీతి అధికారుల తీరు మారలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని చెక్‌పోస్టులు రద్దు చేయాలని రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్‌కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు. ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించ నున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్‌తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

## నేడు తెలంగాణ కేబినేట్ భేటీ

**మొదటిపేజీ తరువాయి..** పునరుద్ధరణ సహా పలు ప్రాజెక్ట్ పనుల పై మంత్రి వర్గం చర్చించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికలపై గురువారం జరిగే సమావేశంలో మంత్రి వర్గం తుది నిర్ణయం తీసుకోనుంది. పాత పద్దతిలో ఎన్నికలకు వెళ్లాలా? లేదా 42 శాతం రిజర్వేషన్లతో వెళ్లాలా? అనేది దానిపై కేబినెట్ చర్చించనుంది. కాగా ఇప్పటికే ఈ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం న్యాయనిపుణ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని న్యాయస్థానాల్లో కొట్లాడేందుకు రేవంత్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేందుకు.. ప్రజలను తమ వైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీని అమలు చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంతకు ఏ పథకం అమలు చేస్తారన్న దానిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే రాష్ట్ర మంత్రి వర్గం ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుదనేది ఆసక్తిగా మారింది.

## సకాలంలో మేడారం మహాజాతర ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి..** శాశ్వత టవర్స్, 20 సెల్-ఆన్-వీల్స్, 350 వై-ఫై పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.కోర్ రూట్లు మరియు పార్కింగ్ ప్రదేశాలను గుర్తించారు. మొత్తం 49 పార్కింగ్ ప్రదేశాలు (1050 ఎకరాలు) గుర్తించబడి, దాదాపు 4.5 నుండి 6 లక్షల వాహనాలు నిలిపే సదుపాయం కల్పించబడుతుంది. ఏర్పాట్లు నవంబర్ 30 నాటికి పూర్తవుతాయని తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో కచ్చా నుండి డబుల్ లేన్ రూపంలో అభివృద్ధి చేస్తున్నారు. వీటిలో భాగంగా వైల్డ్‌లైఫ్ శాంక్చువరీలోని రహదారులు కూడా చేర్చబడ్డాయి. ఆర్ / బీ శాఖ ద్వారా 42 కోట్లతో ఆలయం చుట్టూ రహదారులు, మరియు 92 కోట్లతో ప్రధాన రహదారులు నిర్మించబడుతున్నాయి. జాతర సమయానికి ముందు, మధ్య మరియు తరువాత ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక జాతర సందర్శనలు చేపట్టనున్నట్లు తెలిపారు. జంపన్న వాగు వద్ద తాత్కాలిక రహదారి కూలిపోయిన కారణంగా మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయి. 517 బోరుపాయింట్లు/నీటి వనరులు, 250 కిలోమీటర్ల రహదారులపై లైటింగ్ పనులు జరుగుతున్నాయి. స్థానికుల సహకారంతో 6 స్లాటర్ సెంటర్లు ఏర్పాటు చేయబడ్డాయి. జంపన్న వాగు పునరుద్ధరణ పనులు సాగిస్తున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.9,111 విద్యుత్ స్తంభాలు, 259 ట్రాన్స్ఫార్మర్లు అమర్చే పనులు విద్యుత్ శాఖ చేపట్టింది. జాతర ప్రాంతమంతా ఎండోవ్మెంట్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రకాశ ఏర్పాట్లు (ఇల్యూమినేషన్) చేయనున్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క?సారలమ్మ జాతర విజయవంతంగా జరిగేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని శ్రీ సబ్యసాచి ఘోష్ ఆదేశించారు. మావేశంలో లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీపీ శ్రీ మహేష్ భగత్, ములుగు, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు, ములుగు ఎస్పీ, ఇతర సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఆరువేలు తగ్గిన బంగారం ధర

**మొదటిపేజీ తరువాయి..** పోలిస్తే 10 గ్రాముల బంగారం ధర సుమారు రూ.6 వేలు తగ్గింది. ఇటీవల రికార్డు గరిష్ఠాలకు చేరిన బంగారం, వెండి లోహాల్లో మదుపర్లు లాభార్జనకు దిగడం, అమెరికా డాలర్ బలోపేతం కావడం, అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు కాస్త ఉపశమించడం ఇందుకు కారణమని బులియన్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.మరోవైపు విజయవాడలో 24 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,27,200కు చేరుకుంది. 22 క్యారెట్ల నాణ్యమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,16,600కు చేరుకుంది. కిలో వెండి ధర రూ.1,62,000కు చేరుకుంది.

# రవాణాశాఖలో ఎఐ సాంకేతికత అమలు

**మొదటిపేజీ తరువాయి..** రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఆర్టీఏ చెక్ పోస్టుల రద్దు చాలా పెద్ద నిర్ణయమని పేర్కొన్నారు. చెక్ పోస్టుల విషయంలో మరింత పారదర్శకత తీసుకొస్తామని.. ఇందులో భాగంగానే ప్రస్తుతమున్న ఆర్టీఏ చెక్ పోస్టులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రతి ఆర్టీఏ కార్యాలయంలో సిమ్యులేటర్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. రవాణా వ్యవస్థలో ఏఐ సేవలు మరింత వినియోగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం రవాణా శాఖపై సంబంధిత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాలుష్యం ఏ విధంగా ఉందో అందరం చూస్తున్నామని.. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రావొద్దని అన్నారు. ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ కష్టాలు, కాలుష్యం తగ్గుతుందన్నారు. రోడ్డు భద్రతపై విద్యార్థులు, ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని.. రూల్స్ అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వాయు కాలుష్యాన్ని తగ్గించాలనే లక్ష్యంలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీలు ఇస్తున్నామని.. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వాహనాల స్క్రాపింగ్ విషయంలో కొత్త పాలసీ తీసుకొస్తున్నామని చెప్పారు. వాహనాల స్క్రాపింగ్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు యోచిస్తున్నామన్నారు.

# గాలి మాటలతో ఎంతకాలం మోసం

**మొదటిపేజీ తరువాయి..** అన్నారు. మధ్యాహ్న భోజన పథకం కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్నదని ఆయన విమర్శించారు. 'కేసీఆర్ ప్రారంభించిన సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం నిలిపివేయబడింది. మధ్యాహ్న భోజన పథకం బిల్లులు చెల్లించకుండా, అమలు గాలికి వదిలివేశారు. మీ సొంత శాఖలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వేతన సమస్యలు కనిపించడం లేదా?' అని హరీష్ రావు ప్రశ్నించారు. ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చి, ఆచరణలో గాలి మాటలకు గురి చేస్తే ఉద్యోగులను మోసం చేయడం అనైతికమని పేర్కొన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం నెలలుగా ఎదురుచూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆవేదన వింటే మనస్సు చెలించిపోతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. స్కావెంజర్ల 9 నెలల పెండింగ్ వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి ఆహ్వానించారు. ఈ పరిస్థితి ద్వారా సర్కార్ సొంత మాటల మాయాజాలంలో మిగిలిపోకుండా, ఉద్యోగుల హక్కులను గౌరవించాల్సిన అవసరం ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

# రాజన్న దర్శనాలను నిలిపేసిన అధికారులు

**మొదటిపేజీ తరువాయి..** అభిప్రాయపడ్డారు. ఒక్కసారిగా భక్తులు ఉత్తర ద్వారం వద్ద చేరుకొని ఉన్న కాస్త భక్తులైన దర్శించుకునేందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను ప్రాధేయపడ్డారు. అధికారుల ఆదేశాల మేరకే భక్తులను నిలిపివేశామని భద్రత సిబ్బంది వెల్లడించడంతో గంటల తరబడి భక్తులు అవకాశం కోసం ఎదురు చూశారు. ఇక చేసేదేమీ లేక కొందరు భక్తులు బయట నుండే స్వామి వారికి దండం పెట్టి వెను తిరిగారు. మరోవైపు ఆలయంలో భక్తుల దర్శనాల నిలిపివేతపై స్పష్టమైన ప్రకటన ఇప్పటివరకు అధికారికంగా ఇవ్వకపోగా, గందరగోళాల మధ్య భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# 23 నుంచి కేంద్ర ప్రభారీ అధికారి పర్యటన

### తొలిరోజు పెనుగంచిప్రోలు మండలం

### కేంద్ర జల సంఘం డైరెక్టర్ ఎన్.అశోక్‌బాబు

### 24న ఇబ్రహీంపట్నం మండలంలో క్షేత్రస్థాయి సందర్శనలు

**విజయవాడ, అక్టోబర్22 :**
జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద ఉన్న పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో పర్యటించి.. లక్ష్యాల సాధనలో పురోగతిని స్వయంగా తెలుసుకునేందుకు కేంద్ర ప్రభారీ అధికారి / నేషనల్ వాటర్ మిషన్ డైరెక్టర్ నేలపట్ల అశోక్‌బాబు ఈ నెల 23వ తేదీ నుంచి మూడు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. నెల 23వ తేదీన పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలుతో పాటు ముండ్లపాడు గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యటించనుండగా.. 24వ తేదీన ఇబ్రహీంపట్నం మండలంలో ఇబ్రహీంపట్నంతో పాటు కాచవరం, కేతనకొండ, కొండపల్లి, జూపూడి, గుంటుపల్లి గ్రామాల్లో రోజంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు. ఈ నెల 25న జిల్లా కలెక్టరేట్‌లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు (ఎస్‌డబ్ల్యూపీసీ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే), ఉన్నత పాఠశాలలను సందర్శిస్తారు. అదేవిధంగా మండలస్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారు. ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, మౌలిక వసతులు తదితర అంశాలకు సంబంధించిన కీలక సామాజిక, ఆర్థిక సూచికల్లో పురోగతిపై చర్చించి అధికారులకు దిశానిర్దేశర చేస్తారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల ప్రజలతోనూ ప్రభారీ అధికారి అశోక్‌బాబు మమేకమవుతారు.

## ప్రజాసమస్యల పరిష్కరించాలి

**విజయవాడ, అక్టోబర్22 :**
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. పి జి ఆర్ ఎస్, అందరికీ ఇళ్లు అంశాలపై భూ పరిపాలన శాఖ ప్రధాన కమిషనర్ జి. జయలక్ష్మి బుధవారం నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఇళక్కియ తో కలసి ఆయన పాల్గొన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... పిజిఆర్ఎస్ అర్జీలలో అపరిష్కృతం గా ఉన్నవాటి వివరాలు శాఖల వారీగా, మండలాల వారీగా తెలియజేయాలన్నారు. అర్జీల పరిష్కార విషయంలో అలసత్వం చూపరాదని, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కీలక ప్రగతి సూచికల్లో (కె పి ఐ) ఐసిడిఎస్, పోలీస్ శాఖల అంశాలలో పురోగతి ఉండాలన్నారు. ఈ క్రాప్ నమోదు పక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లక్ష్మీ నరసింహం, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఏ.పోసి బాబు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ కుమారి, గ్రామ,వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి. జ్యోతి, డి ఎస్ ఎల్ ఓ వై.మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ఐఎ కస్టడీకి అబూబకర్ భార్య సైరాబాను

**కడప, అక్టోబర్22 :** కడప సెంట్రల్ జైలుకు వచ్చిన జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు.. రాయచోటిలో ఇటీవల అరెస్ట్ అయిన ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరా భానును కస్టడీకి తీసుకున్నారు. జులై 1న రాయచోటిలో ఇద్దరు ఉగ్రవాదులు.. అబూబకర్ సిద్ధికి, మహమ్మద్ అలీని తమిళనాడు ఐబీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ ఇద్దరు ఉగ్రవాదుల భార్యలనూ అన్నమయ్య జిల్లా పోలీసులు అరెస్ట్ చేసి కడప జైలుకు తరలించారు. ప్రస్తుతం ఉగ్రవాది అబూబకర్ సిద్ధికి భార్య సైరాబాను, మహమ్మద్ అలీ భార్య షమీం కడప సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. అయితే బుధవారం అబూబకర్ సిద్ధికి భార్య సైరాబానును ఎన్ఐఎ అధికారులు కస్టడీకి తీసుకున్నారు.

# ప్రారంభమైన కార్తీక మాసం

**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 22 (అక్షరం న్యూస్ )**
శివ కేశవుకు ప్రీతి పాత్రమైన మాసం కార్తీక మాసం ఈరోజు బుధవారం నుంచి ప్రారంభం కానుంది, విశిష్టమైన కార్తీక మాసంలో దీపారాధన చేయడం ద్వారా సర్వ పాపాలు హరించుకుపోతాయని ప్రజల నమ్మకం సూర్యోదయానికి ముందే గోదావరి నది స్థానం చేసి శివకేశవ పూజలు చేసిన వారికి విశిష్టమైన పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం... హిందూ సాంప్రదాయంలో కార్తీక మాసం అత్యంత పవిత్రమైన కాలంగా పరిగణించబడుతుంది. ఈ మాసం నేడు ప్రారంభమవు తోంది. “న కార్తీక నమో మాసః, న దేవం కేశవాత్పరం! న చ వేద సమం శాస్త్రం, న తీర్థం గంగాయాస్తమమ్!!”లి అని స్కంద పురాణం లో పేర్కొనబడింది. అంటే కార్తీక మాసానికి సమానమైన నెల లేదు, కేశవుడికి సమానమైన దేవుడు లేదు, వేదాలకు సమానమైన శాస్త్రం లేదు, గంగకు సమానమైన తీర్థం లేదు అని అర్థం. ఈ మాసం శివకేశవులిద్దరికీ ప్రీతికర మైన కాలంగా ఉండటంతో, భక్తులు శివాలయాలు, విష్ణు ఆలయాలను దర్శించడానికి, దీపాలు వెలిగించడానికి, వ్రతాలు ఆచరించడానికి ముందుంటారు.కార్తీక మాసం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే సమయం. ఈ కాలంలో శివుడు, కేశవుడు ఇద్దరినీ పూజించడం ద్వారా జన్మజన్మాంతర పాపాలు నశిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. భక్తులు తెల్లవారుజామున నదీ స్నానం చేయడం, దీపారాధన, రుద్రాభిషేకం, తులసి పూజ, విష్ణు సహస్రనామ పారాయణం వంటి ఆచారాలను పాటిస్తారు. ముఖ్యంగా కార్తీక దీపం వెలిగించడం అత్యంత పుణ్యప్రదమని పండితులు సూచిస్తున్నారు. ఈ నెలలో ఉపవాసం, ధ్యానం, భజనల ద్వారా ఆత్మశుద్ధి సాధించవచ్చని విశ్వాసం ఉంది.కార్తీక మాసంలో పూజలు, దానాలు, ఉపవాసాలు చేయడం ద్వారా భక్తుడికి అఖండ పుణ్యం లభిస్తుంది. ఈ నెలలో గంగా స్నానం, అన్నదానం, వస్త్రదానం, గోదానం వంటివి శివకేశవు ల కృపను పొందడానికి మార్గంగా పరిగణించబడ తాయి. ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి, తులసి కోట వద్ద దీపారాధన చేయడం భక్తి శ్రద్ధకు సూచిక. ఈ పవిత్ర మాసంలో ప్రతి భక్తుడు తన ఆత్మను దేవుని సన్నిధిలో లయపరచుకునే అవకాశం కలుగుతుంది.
అందుకే కార్తీకం భక్తి, శాంతి, పుణ్యానికి ప్రతీకగా నిలిచే ఆధ్యాత్మిక యాత్రగా భావించబడుతోంది.



# బేతిగల్ నుండి కరీంనగర్

## నూతన బస్ సర్వీసును ప్రారంభించిన ప్రణవ్..

- 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న కల నెరవేరిన వేళ గ్రామస్తుల్లో ఆనందం.
- గ్రామాల అనుసంధానికి కాంగ్రెస్ పార్టీ మరింత కృషి.
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ - ఘన స్వాగతం పలికిన బేతిగల్ గ్రామస్థులు.



**కరీంనగర్/వీణవంక/అక్టోబర్ 22/అక్షర న్యూస్:**
నూతన బస్సు సౌకర్యం వల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు,ముఖ్యంగా స్కూల్స్,కాలేజీలకు వెళ్లే విద్యార్థులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.బుధవారం రోజున హుజురాబాద్ డిపో పరిధిలో జమ్మికుంట నుండి వయా బేతిగల్,కేశవపట్నం మీదుగా కరీంనగర్ వరకు నూతన బస్ సర్వీసును గ్రామస్థులతో కలిసి ఆయన ప్రారంభించారు. 30 ఏళ్లుగా ఎదురుచూస్తున్న బస్ సర్వీసు ప్రణవ్ ప్రారంభించడానికి రావడంతో గ్రామస్థులు బాణాసంచా కాల్చి ఘనస్వాగతం పలికారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ బస్ కోసం బేతిగల్ గ్రామ ప్రజలు ఏళ్లుగా ఎదురుచూస్తున్న కళ నిజమయ్యిందని,ప్రతీ రోజు రెండుసార్లు సర్వీసు నడుస్తుందని దీన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం స్వయంగా బస్ టికెట్ తీసుకొని కొంతదూరం ప్రయాణిం చారు.జమ్మికుంట నుండి కరీంనగర్ వయా బెతిగల్ మీదుగా వెళ్ళే ఈ కొత్త బస్సు వారి ప్రయాణ సమయాన్ని తగ్గించి,భద్రతను పెంచుతుందని,మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందనీ,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.ఏళ్లుగా ఈ రూట్ లో బస్ సౌకర్యం కల్పించాలని ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో మోక్షం లభించడం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామనీ అన్నారు.రానున్న రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీనీ ఒక్కక్కటి పూర్తి చేస్తామని తెలిపారు.సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..వీణవంక మండల పరిధిలోని బేతీగల్,వల్భాపూర్ గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్..బేతిగల్ గ్రామంలో 4,వల్భాపూర్ గ్రామంలో 3 చెక్కులను 3,15,000/- రూపాయల విలువ చేసే చెక్కులను పంపిణీ చేసిన అనంతరం వెంటనే చెక్కులను బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు..



## పత్తి రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించాలి

### పత్తి పంట క్షేత్రస్థాయి పరిశీలన
### హుజురాబాద్ సహాయ వ్యవసాయ అధికారిని జి.సునీత





**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**
పత్తి రైతులు పత్తిని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా విక్రయించే రైతులు కిసాన్ కపాస్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకొని పత్తిని విక్రయించాలని హుజురాబాద్ సహాయక వ్యవసాయ అధికారి జి.సునీత తెలిపారు. అనంతరం మండలంలోని మల్యాల గ్రామంలో రైతులు వేసిన పత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ అధికారి ని మాట్లాడుతూ బుధవారం నుండి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిందని ఈ యొక్క అవకాశాన్ని ఉపయోగించుకునే రైతులు తప్పనిసరిగా మండల వ్యవసాయ అధికారికి రైతు భరోసా కోసం ఏ యొక్క మొబైల్ నెంబర్ అయితే ఇచ్చారు ఆ నెంబర్ ద్వారానే లాగిన్ అవ్వాలని అన్నారు. ఏదైనా సమస్య వచ్చి మొబైల్ నెంబర్ మారిన నెంబర్ తప్పు పడిన స్థానిక మండల వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి నెంబర్ అప్డేట్ చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సహాయ అధికారి వెంట మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముప్పిడి సూర్యనారాయణ రైతులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తహశీల్దార్ పై

### శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి.
### సిపిఎం మండల కార్యదర్శి చెల్పూరి రాము.



**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**
నిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మండల తహశీల్దార్ పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తహశీల్దార్ మధ్యాహ్నం 12 గంటలు దాటుతున్న సమయానికి ఆఫీసుకు రాకుండా ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్నారని, కార్యాలయంలో పని నిమిత్తం వచ్చే ప్రజలు గంటలకొద్దీ వేచి చూడవలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యాలయంలో ఏమైనా వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్లు ఉంటే ఉదయం వచ్చి రిజిస్ట్రేషన్లు చేసి వెళు న్నారు, తప్ప ఏనాడు సమయ పాలన పాటించిన దాతలు లేవని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న తహశీల్దార్ పై జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు శాఖ పరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాము కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్
### పోలీస్ అమరవీరుల సంస్మారణ దినోత్సవం సందర్భంగా స్టేషన్ లో ఓపెన్ హౌస్



**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**
పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివాని పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాకతీయ స్కూల్ విద్యార్థులతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి పోలీసు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుంది, పోలీసుల విధుల నిర్వహణ కర్తవ్యాలను పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను ఏ విధంగా స్వీకరిస్తారు. డ్రంక్ అండ్ డ్రైవ్, 100 పనితీరు, ఎఫ్ ఐ ఆర్ నమోదు ఏ విధంగా చేస్తారు, ఫిర్యాదు పైన విచారణ ఏ విధంగా చేపడతారు అనే అంశాల పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగరాజ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాంద్ పాషా కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన జిఆర్ఆర్ టీం సభ్యులు

**కొండాపూర్ డివిజన్ అక్టోబర్ 22**

కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా ను ఆయన ఆఫీసులో కలిసి దీపావళి పండుగ పురస్కరించుకొని జిఆర్ఆర్ టీం సభ్యులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకి అందుబాటులో ఉండే చాంద్ పాషా అన్నని కలిసి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు శుభాకాంక్షలు. కార్యక్రమంలో రంజిత్ అన్న యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రామ్ కటకం నేత, టీం జిఆర్ఆర్ ప్రెసిడెంట్ జహీరుద్దీన్ తదితరులు పాల్గొనారు.



## డీసీహెచ్‌వోను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ




**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా డీసీహెచ్‌వో శ్రీధర్‌ను బుధవారం బీసీ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా జిల్లా ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు, అన్నిరకాల సేవలు కల్పించటంలో విశేష సేవలందిస్తున్నారని డీసీహెచ్‌వో శ్రీధర్‌ను కొనియాడారు. దీంతో పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పోరేట్ ఆసుపత్రుల్లో లభించే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా పెద్దపల్లిలో ప్రసూతి వైద్యం, దయాలసిస్, గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు, అన్ని రకముల విభాగాలకు సంబంధించినటువంటి ఓపి సేవలు మరియు ఇన్‌పేషెంట్ సేవలు అందిస్తున్నటువంటి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బీసీ జేఏసీ ప్రధాన నాయకులు కొండి సతీష్, తాడూరి శ్రీమాన్, ఆకుల స్వామి వివేక్ పటేల్ కోమటిపల్లి రాజేందర్ నేత, రాజగోపాల్ , యాదవ చారిటబుల్ ట్రస్ట్ మారం తిరుపతి యాదవ్, శిలారపు పర్వతాలు, రాజు చారి, మొదలగు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 22 అక్షరం న్యూస్**

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం రోజున పెద్దపల్లి పట్టణం మున్సిపల్ పరిధిలోలోని పలు వార్డులకు చెందిన ముఖ్యనాయకులతో,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ.చింతకుంట విజయరమణ రావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మాజీ కౌన్సిలర్లు,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు..

## పత్రికా కార్యాలయాలపై దాడులు అమానుషం

### – బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి – టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు

**కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**

నమస్తే తెలంగాణ%తీ% దినపత్రిక వరంగల్ యూనిట్ కార్యాలయంపై దాడి యత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా, ప్రజాప్రతినిధి అయినా ప్రజాస్వామ్యంలో నాలుగోస్థంభంగా ఉన్న మీడియాపై బెదిరింపులకు దిగటం సరికాదన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలపై వార్తలు రాసే స్వేచ్ఛ పత్రికలకు ఉంటుందని, పేపర్లలో తమకు వ్యతిరేక వార్తలు వస్తే, వాటికి ఖండనలు ఇవ్వటం, వివరణలు ఇవ్వటం చేయాలి కానీ బెదిరింపులకు పాల్పడటం, భౌతిక దాడులకు దిగటానికి ప్రజాస్వామ్యంలో చోటులేదన్నారు. భావప్రకటనా స్వేచ్ఛ పై దాడి సరికాదని, తక్షణమే పత్రికా కార్యాలయంపై దాడికి దిగిన వారిని అరెస్టు చేసి, దాడికి ఉసిగొల్పిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..



# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నేరం




## చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నాం: డీఎంహెచ్ఓ వాణిశ్రీ ..పెద్దపల్లి జిల్లా పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం

**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 22 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం రోజు పి.సి.పి.ఎన్.డి.టి. అడ్వైజరీ కమిటీ సమావేశం డా. వి. వాణిశ్రీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. వాణిశ్రీ మాట్లాడుతూ, "జిల్లాలో ప్రస్తుతం 32 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయ్యాయి. ప్రతి నెల 10 కేంద్రాలను తనిఖీ చేస్తూ, అన్ని కేంద్రాలు సమగ్రంగా పరిశీలనకు గురవుతున్నాయి," అని తెలిపారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం-1994 (పి.సి.పి.ఎన్.డి.టి. యాక్ట్) ప్రకారం పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పడం నేరమని ఆమె హెచ్చరించారు. లింగ నిర్ధారణ చేసిన వారికి, చేయమని అడిగిన వారికి మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించే నిబంధనలు ఉన్నాయని వివరించారు.జిల్లాలో ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఈ రోజు రెన్యువల్ కోసం దరఖాస్తు చేసిన స్కానింగ్ కేంద్రాల ఫైళ్ళను పరిశీలించి, డిస్ట్రిక్ట్ అప్రోప్రియేట్ కమిటీకి అనుమతి కోసం సిఫార్సు చేసినట్లు చెప్పారు. ఇందులో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం దరఖాస్తు కూడా ఉన్నదని తెలిపారు.అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణుల స్కానింగ్ వివాలను ఫారం 'ఎఫ్' ద్వారా నమోదు చేయాలని కమిటీ సభ్యుడు శ్రీ కె. రాజగోపాల్ సూచించారు. లింగ వివక్షత నిర్మూలన కోసం జిల్లా సమైక్య గ్రూప్ సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు శ్రీమతి స్నేహ అన్నారు.ఈ సమావేశంలో డా. రవీందర్ (పిల్లల వైద్య నిపుణులు), పి. రాకేష్ (పబ్లిక్ ప్రాసిక్యూటర్), శ్రీ కె. రాజగోపాల్ (రెడ్ క్రాస్ సోసైటీ అధ్యక్షులు), శ్రీమతి స్నేహ శ్రీపతి (జిల్లా సమైక్య అధ్యక్షురాలు), జగన్ (డి.పి.ఆర్.ఓ), ఎస్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం పత్రిక ఆవిష్కరణ



**పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 22 అక్షరం న్యూస్:**

శ్రీరాంపూర్ గ్రామ పరిధిలోని పాండవుల గుట్ట ప్రాంతంలో శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, మాలిక పురోత్తమాంబ, నవగ్రహ, పంచముఖ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టాపన దేవాలయ నిర్మాణం కొరకు 9 నవంబర్2024 రోజున పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు పూజ చేయగా నవంబర్ 14 సుంకు శిల వేయగా డిసెంబర్ 14 రోజున పడిపూజ చేయడం జరిగింది. ఆరోజున అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి శ్రీరాంపూర్ మండల దాతలు ముందుకు రాగా అందరి కృషి ఫలితంగా సంవత్సరం గడవక ముందే అయ్యప్ప స్వామి గుడి నిర్మాణం జరిగి విగ్రహ ప్రతిష్ట జరగడం ఎంతో సంతోష పూర్వకంగా భావిస్తూ శ్రీరాంపూర్ మండల అయ్యప్ప స్వామి కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 22 బుధవారం రోజున అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయ ప్రారంభోత్సవం బ్రహ్మశ్రీ డాక్టర్ చంద్రమౌళి గురు స్వామి వారి ఆధ్వర్యంలో నవంబర్ 1, 2,3 శని ఆది సోమ రోజులలో విగ్రహ ప్రతిష్టాపనలు జరుపబడును. కావున ఈ పత్రికనే అందరికీ ఆహ్వానంగా భావించి అయ్యప్ప స్వామి గుడి ప్రారంభోత్సవంలో తమ వంతు పాత్రను పోషించి శ్రీరాంపూర్ మండలం గ్రామ జిల్లా ప్రజలు అయ్యప్ప భక్తులు భక్త బృందం మాలాదారులు అందరూ రావాలని ఆలయ కమిటీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసు సతీష్, మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష ఆయా పార్టీల నాయకులు శ్రీరాంపూర్ మండల భక్త బృందం ఆలయ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**ఓదెల /పెద్దపల్లి అక్టోబర్ 22(అక్షరం న్యూస్)**



పోలీసు శాఖలో తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల స్మరణార్థంగా, ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 నుండి అక్టోబర్ 21 వరకు పోలీసు అమరవీరుల వారోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా పోత్కపల్లి పోలీస్ ల ఆధ్వర్యంలో పోత్కపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై దీకొండ రమేష్ ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ స్వయంగా పిల్లలకు ప్రజల రక్షణ కోసం పోలీసులు చేస్తున్న విధులు, పోలీసు చట్టాల గురించి, డయల్ 100 గూర్చి షీ టీమ్స్, కమ్యూనికేషన్ సిస్టం గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి, పోలీస్ శాఖ యొక్క విదులు, బాధ్యతలు, అందుబాటులో ఉన్న సేవలు, మరియు సాంకేతిక పరికరాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ తో పాటు విద్యార్థులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# గోదావరిఖని పోలీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### సమాజాభివృద్ధికి , నేరా నియంత్రణ కి యువత పోలీస్ తో భాగస్వామ్యం కావాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్.,

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షర నస్**



అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి , రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, ఏసీపీ గోదావరిఖని ఎం. రమేష్ కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... రక్తం అనేది జీవితాలను కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అక్టోబర్ 21 పోలీసు వారోత్సవాల సందర్భంగా ప్రజల గురించి పోలీసు ఏ విధంగా పనిచేస్తుంది ఏ విధంగా ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తు కలిసి పనిచేస్తున్నారు అనేది ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. ప్రాణాలు అరిప్పించిన వారి త్యాగాలను గుర్తు చేస్తూ రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు తమ విధి నిర్వహణలో ప్రజల రక్షణతో పాటు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా, పండగల సమయంలోనైనా ఎల్లవేళలా 24 గంటలు ప్రజల ధన మాన ప్రాణ రక్షణకై పోలీసులు విధులను నిర్వర్తిస్తారని దానితో పాటు ప్రజలకు అత్యవసర సమయంలో, ప్రమాద ఆపద సమయంలో ప్రాణాల రక్షణ కొరకు, తల సేమియా వ్యాధిగ్రస్తులకు అవసరమైన రక్తం కోసం ఇలాంటి కార్యక్రమంలను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తులో ఇక్కడున్న చాలామంది యువత పోలీస్ శాఖ లో పనిచేయడానికి ఇష్టం తో ఆసక్తి తో ప్రయత్నించే వారున్నారు. మీలాంటి యువతను ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత పోలీస్ తో కలిసి శాంతిభద్రత పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యేలాగా అందరు కలిసి ఒక నిర్ణయం తీసుకోవాలని, అదేవిదంగా యువత ఎల్లప్పుడూ సమాజ శ్రేయస్సు, రక్షణ, నేరాల నియంత్రణ లో పోలీస్ కి సహకరిస్తూ సమాజాభివృద్ధికి బాధ్యతగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ గారు అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల లో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల ను స్ఫూర్తిగా తీసుకొని యువత బాధ్యత గా వ్యవహారిస్తూ ముందుకు వచ్చి పోలీస్ కి సహకరించాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం లో పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ రమేష్, రామగుండం ఎస్ ఐ సంధ్యారాణి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు నగరానికి చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని మంచిర్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు రమేష్, అనూష, రామగుండం ఎస్సై సంధ్యారాణి అంతర్గం ఎస్ఐ వెంకట్,



లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, జోన్ చైర్మన్ మల్లికార్జున్, రిజియాన్ చైర్మన్ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంకుల్లో భద్రతపై గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి తనిఖీ





**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు భద్రతా చర్యల్లో భాగంగా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్ పక్కన ఎస్బిఐ బ్యాంక్, అశోక్ థియేటర్ పక్కన యూనియన్ బ్యాంక్, మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న హెచ్డిఎఫ్సి బ్యాంక్ లలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని మిగతా బ్యాంకుల్లో భద్రతపై ఎస్ ఐ రమేష్ కూడా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల్లో, ఏటీఎంల వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... సీసీ టీవీ కెమెరాలు బ్యాంకులు భద్రత ప్రయోజనాల కోసం కలిగి ఉండాలని సూచించారు. తదనుగుణంగా బ్యాంకు భద్రతాంశాలపై బ్యాంకు ఆవరణ అంతా కవర్ అయ్యేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, స్ట్రాంగ్ రూమ్, సెక్యూరిటీ గార్డ్, సీసీ కెమెరాలు, లైటింగ్, సెక్యూరిటీ గార్డ్ ఏర్పాటు, బ్యాంకుల్లో భద్రతా లోపాలు ఉండకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. బ్యాంక్ కు వచ్చే కస్టమర్ లకు ఎవరైనా ఎక్కువ సమయం బ్యాంక్ లో ఉన్నట్టు అనుమానస్పదంగా అనిపిస్తే సమాచారం చెప్పాలని, బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసుకొని వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూడా కస్టమర్లకు అవగాహన కల్పించాలని బ్యాంక్ అధికారులకు సిఐ గారు సూచించారు.

# నిజాం పాలన.... రజాకర్ల దౌర్జన్యాలను తిప్పి కొట్టి వీరుడు కొమరం భీమ్

### -అఖిల భారతీయ విద్యార్థి పరిషత్




**కరీంనగర్/హుజురాబాద్/అక్టోబర్ 22/అక్షరం న్యూస్:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏ బి వి పి) హుజూరాబాద్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివాసి ముద్దుబిడ్డ కొమరం భీమ్ 125వ జయంతి సందర్భంగా సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ

భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన నాయకుడు కొమురం భీమ్ 'జల్–జంగిల్–జమీన్' నినాదానికి ప్రతీకగా కొండ కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించి ఆదివాసీ ప్రజలకు అడవిపై హక్కు సామాజిక న్యాయంలో భాగమని నినదిస్తూ, 1928 నుంచి 1940 వరకూ రణభేరి మోగించిన కొమరం భీమ్ అని అన్నారు. నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన పోరాటయోధుడీ కళాశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులతో కలిసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి కోయాల అంజి, సంయుక్త కార్యదర్శి అభిలాష్, సాయి, చరణ్, సిద్దు . కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య సింగ్ ను కలిసిన తిరుపతి నాయక్ కార్యకర్తలు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఠాగూర్ అయోధ్య సింగ్ ని బుధవారం అంతర్గాం కాంగ్రెస్ నాయకుడు తిరుపతి నాయక్ తనతో పాటు ఇటీవల నూతనంగా కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో చేరిన విలేజ్ అంతర్గాం గ్రామ తాజామాజీ ఉపసర్పంచ్ దారవేని సంతోష్ తమ్మనవేని మణికుమార్ కె శంకర్ కలిశారు. ఈ సందర్భంగా ఠాకూర్ అయోధ్య సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కుటుంబంలో చేరిన నాయకులకు స్వాగతం పలుకుతూ రాబోయే కాలంలో పార్టీ పటిష్టత కోసం స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసి పని చేయాలని సూచించారు సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన సంతోష్ మణికుమార్ శంకర్ ఠాగూర్ అయోధ్య సింగ్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ధాన్యం డబ్బులతోపాటే బోనస్ –స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 22:**



రైతుకు అండగా నిలిచి అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యంకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్, మంగలిబండ, జాఫరగూడెం, వెల్ది గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం.

ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేం ద్రాలలోనే ధాన్యంను విక్రయించి మద్దతు ధర పొందాలని, 'ఏ' గ్రేడు వరి ధాన్యం క్వింటాళుకు రూ.2389, సాధారణ రకం ధాన్యంకు రూ.2369 మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించిందని, గతంలో మాదిరిగా కాకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన సన్న రకం ధాన్యానికి ఈ సీజన్లో రైతులకు మద్దతు ధరతో పాటే క్వింటాకు రూ.500 బోనస్ డబ్బులు కూడా రైతుల ఖాతాలలో వారం రోజుల లోపే జమ కానున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతులకు ప్రత్యక్షంగా – ప్రయోజనం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యంను విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని అన్నారు. రైతులు, మహిళలతో పాటు పేద ప్రజల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వమని, రెండవ పంట అయిన యాసంగికి ప్రతి ఎకరాకు గోదావరి జలాలు అందించడం నా బాధ్యత అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి, సంక్షేమ పథకాలలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, డీఆర్డీవో వసంత, జిల్లా వ్యవసాయాధికారి అంబిక సోని, జనగామ ఆర్డీవో గోపిరాం, ఏడిఏ సుగుణ, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, లింగాజీ, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు ఎండి. బాషమియా. పర్శ సిద్దేశ్, రమేష్. బందకుమార్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నాయకులు మంద రమేష్, కావటి భాస్కర్, లోని శ్రావణ్, రాజ్ కుమార్, ఐకేపి ఎపిఎం ఎల్లస్వామి తహసీల్దార్ పనికిషోర్, ఎవో శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పెసరుపప్పు పకోడి..

**తయారీ విధానం**

కావలసిన పదార్థాలు
పెసరుపప్పు : ఒక కప్పు
అల్లం : ఒక అంగుళం ముక్క
పచ్చిమిర్చి : రెండు
ఉల్లిపాయ : ఒకటి
కరివేపాకు : రెండు రెమ్మలు
కొత్తిమీర తరుగు : కొద్దిగా
పసుపు : పావు టీస్పూన్
గరం మసాలా : అర టీస్పూన్
కారం : అర టీస్పూన్
జీలకర్ర : ఒక టీస్పూన్
వాము : పావు టీస్పూన్
ఉప్పు : రుచికి తగినంత
నూనె : వేయించడానికి సరిపడా

తయారీ విధానం

పెసరుపప్పును శుభ్రంగా కడిగి.. ఒక గంటసేపు నానబెట్టాలి. నీళ్లను వంపేసి.. పప్పును మిక్సీజార్‌లోకి తీసుకోవాలి. అందులో అల్లం ముక్క వేసి.. కాస్త బరకగా రుబ్బుకోవాలి. ఓ గిన్నెలో సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకుతోపాటు కొత్తిమీర తరుగు, జీలకర్ర, వాము, ఉప్పు, పసుపు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. అందులోనే మిక్సీ పట్టుకున్న పెసరుపప్పును కూడా వేసుకొని మరోసారి బాగా కలపాలి. స్టవ్‌పైన కడాయి పెట్టి.. డీప్‌ఫ్రైకి సరిపడా నూనె పోసుకోవాలి. ఆయిల్ బాగా వేడెక్కిన తర్వాత.. మంటను సిమ్‌లో పెట్టుకొని, పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ పకోడీలుగా వేసుకోవాలి. కడాయి నిండుగా పకోడీలు వేసుకున్న తర్వాత.. మంటను మీడియం ఫ్లేమ్‌లోకి మార్చుకోవాలి. పకోడీలను గంటెతో కలుపుతూ.. రెండు వైపులా ఎర్రగా, కరకరలాడేలా వేయించుకుని వేరే ప్లేట్‌లోకి తీసుకోవాలి. వర్షం పడుతున్నప్పుడు వీటిని వేడివేడిగా.. గ్రీన్ చట్నీ లేదా టమాటా సాస్‌తో కలిపి తింటే అద్భుతంగా ఉంటాయి.



# కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్

కావలసిన పదార్థాలు:
కీరదోస: ఒకటి
జీడిపప్పులు: పది
పచ్చిమిరపకాయలు: రెండు లేదా
మిరియాల పొడి: పావు స్పూను
కొత్తిమీర: నాలుగు రెబ్బలు
ఉప్పు: రుచికి సరిపడా

తయారీ విధానం.. జీడిపప్పుల్ని ఒక గిన్నెలో వేసి వేడినీళ్లు పోసి పది నిముషాలు నానబెట్టాలి. ఇంతలో కీరదోసకాయని శుభ్రంగా కడిగి సన్నని ముక్కలుగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. పచ్చిమిరపకాయలను కూడా ముక్కలు చేసుకుని పక్కకు పెట్టుకోవాలి. ఇప్పుడు జీడిపప్పు, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మిక్సీలో వేసి మెత్తగా పట్టాలి. తినే ముందు ఈ మిశ్రమాన్ని కీరదోస ముక్కల్లో వేసి బాగా కలపాలి. చివర్లో సన్నగా తరిగిన కొత్తిమీర చల్లితే కాజూ డ్రెస్డ్ కుకుంబర్ సలాడ్ సిద్ధమైనట్టే. ఇక్కడ పచ్చిమిర్చి బదులు మిరియాల పొడిని కూడా వాడుకోవచ్చు. ఆ రుచి కూడా బాగానే ఉంటుంది. ఏది వాడినా ముక్కలకు మిశ్రమాన్ని తినేముందు మాత్రమే కలపాలి. లేకపోతే నీరు నీరుగా అవుతుంది. ఇది గుర్తుంచుకుంటే చాలు!



# తీపి బోండాలు

కావలసిన పదార్థాలు
మినుప పప్పు: ఒక కప్పు, బియ్యం: పావు కప్పు, బెల్లం తురుము: అరకప్పు, యాలకుల పొడి: పావు టీస్పూన్, నూనె: వేయించడానికి సరిపడా, వంటసోడా: చిటికెడు.

తయారీ విధానం.. మినుప పప్పు, బియ్యం బాగా కడిగి అయిదు గంటలపాటు నానబెట్టాలి. వీటితోపాటు బెల్లం తరుము కూడా మిక్సీలో వేసి.. నీళ్లు పోయకుండా మెత్తగా గ్రైండ్ చేయాలి. ఈ మిశ్రమంలో యాలకుల పొడి, వంటసోడా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక పిండి



మిశ్రమంతో చిన్నచిన్న బోండాలు వేసుకుని, దోరగా కాల్చుకుంటే నోరూరించే తీపి బోండాలు సిద్ధం.

# అద్భుతమైన ప్రయోజనాలను అందించే వేప నూనె..

ఆయుర్వేదంలో వేపకు ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. వేపాకులు, బెరడు, పువ్వులు, పండ్లు.. ఇలా అన్ని భాగాల్లోనూ ఔషధ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. వాటిని అనేక వ్యాధులను నయం చేసేందుకు భిన్న రకాలుగా ఉపయోగిస్తారు. ఈ క్రమంలోనే వేప నూనె ఆయుర్వేదంలో ఎక్కువగా వినియోగంలో ఉంటుంది. వేప పండ్లపై అధిక పీడనంలో ఒత్తిడి కలిగించడం ద్వారా వేప నూనెను తయారు చేస్తారు. వేప నూనె వల్ల అనేక లాభాలు కలుగుతాయి. వేప నూనెలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. అజాడిరాక్టిన్, నింబిన్, నింబిడిన్, గెడునిన్, నింబొలైడ్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు వేప నూనెలో ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన యాంటీ మైక్రోబియల్ కారకాలుగా పనిచేస్తాయి. దీంతో ఇన్ ఫెక్షన్లను తగ్గించుకోవచ్చు. రోగాలు రాకుండా ఉంటాయి.ఫంగస్ పెరగకుండా..వేప నూనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మొటిమలు, చర్మ ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. చిగుళ్లను ఆరోగ్యంగా ఉంచుతాయి. వేప నూనెలో యాంటీ ఫంగల్ గుణాలు సైతం ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు, గోర్లు, పాదాలు, గజ్జలు వంటి భాగాల్లో వచ్చే ఫంగస్, ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఆయా భాగాల్లో ఉండే దురద, దద్దుర్లు తగ్గిపోతాయి. బ్యాక్టీరియా, ఫంగస్, ఈస్ట్ పెరగకుండా చేసే గుణం వేప నూనెలో ఉంటుంది. అందువల్ల ఆయా చర్మ సమస్యల నుంచి విముక్తి లభిస్తుంది. వేప నూనెలో యాంటీ వైరల్ గుణాలు సైతం అధికంగానే ఉంటాయి. అధ్యయనాలు చెబుతున్న ప్రకారం ఈ నూనె పలు రకాల వైరస్‌లను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని తేలింది. దీని వల్ల జ్వరం వంటి వాటిని తగ్గించుకోవచ్చు.చర్మ సమస్యలకు..వేప నూనెలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మొటిమలను తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. మొటిమలకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. మొటిమలు ఉండే ప్రాంతంలో ఎరుపుదనం, దురద, వాపులు తగ్గుతాయి. తామర, గజ్జి, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులకు సైతం వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. దీన్ని రాయడం వల్ల వాపులు, దురదలు, మంట తగ్గిపోతాయి. వేప నూనె సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఇ చర్మానికి తేమను అందించి చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.ఎలాగైనా వాడవచ్చు..వేప నూనెను వాడడం వల్ల ముఖంపై ఉండే ముడతలు, వృద్ధాప్య ఛాయలు తగ్గిపోతాయి. సహజసిద్ధమైన నిగారింపు వచ్చి యవ్వనంగా కనిపిస్తారు. గాయాలు, పుండ్లను మానేలా చేయడంలోనూ వేప నూనె అద్భుతంగా పనిచేస్తుంది. వేప నూనెను అన్ని రకాల చర్మాలు ఉన్నవారు వాడవచ్చు. ముఖ్యంగా ఆయిల్ స్కిన్ ఉన్నవారు జిడ్డుగా అవుతుందని భయ పడాల్సిన పనిలేదు. దీన్ని వాడితే జిడ్డుగా ఉన్న చర్మం సాధారణ స్థితికి వస్తుంది. అధికంగా స్రవించే నూనెల ఉత్పత్తి తగ్గుతుంది. వేప నూనెను వాడితే పొడి చర్మం తేమగా మారి కాంతివంతంగా కనిపిస్తుంది. వేప నూనెను నేరుగా చర్మంపై రాయవచ్చు. లేదా ఏదైనా పదార్థంలో కలిపి కూడా వాడుకోవచ్చు. పెరుగు, పసుపు, తేనె, నిమ్మరసం, చల్లని పాలు, టమాటా గుజ్జు, బొప్పాయి గుజ్జు, కొబ్బరినూనె వంటి వాటిల్లో కలిపి ఆయా సమస్యలకు ఔషధంగా వాడుకోవచ్చు.ద



# సిగరెట్ కంటే చాక్లెట్స్ వెరీ డేంజర్..

చాక్లెట్, సిగరెట్ ఈ రెండింటినీ విపరీతంగా ఇష్టపడేవారు చాలా మంది ఉన్నారు. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులే అనే ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు.ధూమపానానికి తప్పదు భారీ మూల్యం.. పొగ తాగకండి..అంటూ ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు ఇచ్చినా సరే కొంతమంది మాత్రం మేమింతే అన్నట్లుగా ప్రవర్తిస్తారు. ముఖ్యంగా యువత ఫ్యాషన్ అంటూ అదే పనిగా సిగరెట్లు కాల్చుతారు. ఇక చాక్లెట్ విషయానికి వస్తే చిన్న పిల్లలు మొదలు పెద్దల వరకు వీటిని చాలా ఇష్టంగా తింటారు. వీటిని మితంగా తీసుకుంటే పర్వలేదు కానీ ఎక్కువగా తీసుకుంటే ఆరోగ్య సమస్యలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. కొంత మంది మాత్రం వీటిని అదే పనిగా తినడానికి ఇష్టపడతారు.సిగరెట్, చాక్లెట్ ఈ రెండింటికీ మార్కెట్లో డిమాండ్ ఎక్కువ. ఈ రెండూ కూడా ఆరోగ్యానికి ప్రమాదకరమని తెలిసినా కూడా వీటిని వదులుకోరు. అయితే, ఈ రెండింటిలో ఏది అత్యంత హానికరమో మీకు తెలుసా? చాలా మంది వీటిని తీసుకుంటే ఏమీ కాదులేనన్న ధీమాతో ఉంటారు. అయితే, ఇది ఆరోగ్యానికి చాలా హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యానికి ఎంత ప్రమాదకరమో ? ఏది ఎక్కువ హాని కలిగిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.. సిగరెట్లు లేదా చాక్లెట్.. మనం రోజూ ఐస్ క్రీం, చాక్లెట్, క్యాండీ, బిస్కెట్లు, అనేక ఇతర వస్తువులను తీసుకుంటాము, వాటిలో ఏదో ఒక విధంగా చక్కెర కలుపుతారు. చక్కెర రెండు రకాలు, ఒకటి సహజ చక్కెర, ఇది పండ్లు, పాల ఉత్పత్తులలో లభిస్తుంది. ఇది శరీరానికి ఎటువంటి సమస్యను కలిగించదు కానీ ఆహార పదార్థాలలో కలిపిన చక్కెర మన ఆరోగ్యానికి చాలా ప్రమాదకరం. దీని కారణంగా మీ ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. మీరు క్రమంగా చక్కెరకు బానిసలవుతారు. ఇది సిగరెట్ల కంటే ప్రమాదకరమైనది. కొకైన్ బానిసలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులయ్యే విధంగానే ఊబకాయం ఉన్నవారు జంక్ ఫుడ్ పట్ల ఆకర్షితులవుతారని ఒక అధ్యయనంలో తేలింది. మీరు నిరంతరం చాక్లెట్ లేదా తీపి పదార్థాలు తీసుకుంటుంటే అది మీకు సిగరెట్ కంటే ప్రమాదకరం కావచ్చని నిపుణులు చెబుతున్నారు

# 70శాతం ముస్లిం మహిళల్లో విటమిన్-డీ లోపం..!



జౌన్‌పూర్‌లోని ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం చేసిన పరిశోధనలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. 70శాతం మంది ముస్లింలు విటామిన్-డీ లోపంతో బాధపడుతున్నారని.. మరో 30శాతం మంది హిందూ మహిళలు వెన్నునొప్పి, వివిధ ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు పరిశోధనలో గుర్తించారు. ఎముకల సాంద్రత తగ్గడం వల్ల పగుళ్లు వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు తెలిపారు. మహిళలు సైతం ఈ విషయాన్ని గ్రహించరని.. కొన్ని సందర్భాల్లో ఎముకలు స్వయంచాలకంగా విరిగిపోతాయని తెలిపారు.ఉమానాథ్ సింగ్ అటానమస్ మెడికల్ కాలేజీ ఆర్థోపెడిక్స్ విభాగం సీనియర్ సర్జన్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమేశ్ కుమార్ సరోజ్ మార్గదర్శకత్వంలో ఈ పరిశోధన 100 మంది హిందూ, 100 మంది ముస్లిం మహిళలపై నిర్వహించారు. పరిశోధన డేటా ప్రకారం.. పది నుంచి 20 సంవత్సరాల మధ్య వయసు గల 60 మందిపైగా ముస్లిం బాలికలు ఫ్యాక్చర్ సమస్యలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. అయితే, 21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల దాదాపు 35 మంది మహిళలు ఎముక సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు తెలిపారు.చాలా మంది మహిళలు ఆకస్మిక ఎముక పగుళ్ల సమస్యతో బాధపడుతున్నారని.. వైద్య పరిభాషలో దీన్ని ఆస్టియోమలేసియాగా పిలుస్తారని డేటా తెలిపింది. శరీరంలో విటమిన్ డీ పరిమాణం బాగా తగ్గిన సమయంలోనే ఈ వ్యాధి వస్తుందని తెలిపారు. హిందూ మహిళల్లో ఈ సమస్య 70 శాతం తక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. దీనికి ప్రధాన కారణం గ్రామాల్లో నివసించే చాలా మంది హిందూ మహిళలు పొలాల్లో పనిచేస్తుండడం వల్ల తగినంత సూర్యరశ్మి శరీరంపై పడడమే దీనికి కారణం. దీనికి విరుద్ధంగా ముస్లిం మహిళలు ఎక్కువ సమయం బురా? ధరించడం వల్ల సూర్యరశ్మిని శరీరాన్ని కాకపోవడం వల్ల విటమిన్-డీ స్థాయి తగ్గుతుందని పరిశోధనలో తేలింది. డాక్టర్ సరోజ్ బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో ఆస్టియోమలేసియా రోగులకు సాధారణంగా వెన్నునొప్పి, కండరాల ఉద్రిక్తత, తిమ్మిర్లు, చిరాకు వంటి సమస్యలు ఉంటాయని గుర్తించారు. ఎముకలు బలహీనపడతాయి. చాలామంది సాధారణ ఆరోగ్య సమస్యలుగా భావిస్తారని, నొప్పుల నివారణకు మందులు లేదంటే మల్టీ విటమిన్లు వంటి మందులను మాత్రమే తీసుకుంటారని డేటా పేర్కొంది. సమస్య నుంచి బయపటపడేందుకు ఉదయం, సాయంత్రం తేలికపాటి సూర్యకాంతిలో వ్యాయామం చేయడం.. ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు, పాలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. అయితే, శీతల పానీయాలను ఎక్కువగా తీసుకోకూడదని చెబుతున్నారు. వాస్తవానికి శరీరంలో విటమిన్ డీ స్థాయి మిల్లీలీటర్‌కు 30 నుంచి 100 నానోగ్రాములు ఉండాలి. జౌన్‌పూర్‌లోని చాలా మంది మహిళల్లో, ఈ స్థాయి 20 కంటే తక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు.ఇది చాలా తీవ్రమైన పరిస్థితని.. ముస్లిం మహిళలు తీవ్రమైన ఎముకల సంబంధిత వ్యాధులతో ఎక్కువగా ప్రభావితమవుతున్నారని డేటా పేర్కొంది. 70 శాతం కంటే ఎక్కువ మంది ముస్లిం మహిళలు ఆస్టియోమలేసియా అనే వ్యాధితో బాధపడుతున్నారని పరిశోధనలో తేలింది. హిందూ మహిళల్లో ఈ సమస్య తక్కువగా ఉందని, ముస్లిం మహిళలు ఈ వ్యాధి బారినపడుతున్నారని ప్రొఫెసర్ డాక్టర్ ఉమేష్ కుమార్ సరోజ్ తెలిపారు.

# దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెంలో

- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వీసీ,విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో మంత్రి తుమ్మల భేటీ
- ఆధునిక మౌళిక సదుపాయాలతో ప్రతిష్టాత్మక ప్రణాళిక, సిఎస్ఆర్ నిధుల సమీకరణకు మంత్రి తుమ్మల కృషి



హైదరాబాద్/అక్టోబర్ 22/అక్షరం న్యూస్

దేశంలోనే తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని కొత్తగూడెంలో అత్యాధునిక వసతులతో నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠమైన ప్రణాళికను సిద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం సెక్రటేరియట్‌లో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణాతో సమావేశమయ్యారు.యూనివర్సిటీ నిర్మాణ ప్రగతిపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ కొత్తగూడంలోని మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్స్ యూనివర్సిటీగా మార్చుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశ విద్యా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. ఇది భారతదేశంలో తొలి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కాగా, ప్రపంచంలో రెండోది మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. ప్రతిష్ఠాత్మక ఈ విద్యాసంస్థకు మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు ఇవ్వడం ద్వారా తెలంగాణ ప్రభుత్వం గౌరవప్రదమైన నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.

ఆధునిక సదుపాయాలు కలిగిన క్యాంపస్ కావాలి మంత్రి తుమ్మల యూనివర్సిటీని అన్ని రకాల ఆధునిక మౌళిక సదుపాయాలతో, భవిష్యత్ తరాలకు అనుగుణంగా రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, అధ్యాపకులు సౌకర్యవంతమైన వాతావరణంలో నేర్చుకునేలా తరగతి గదులు, హాస్టళ్లు, గ్రంథాలయాలు,ప్రయోగశాలలు నిర్మించాలన్నారు. యూనివర్సిటీ భవన నిర్మాణ రూపకల్పనను దేశంలోని అగ్రశ్రేణి ఆర్కిటెక్ట్‌ల ద్వారా రూపొందించి, అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన మోడల్‌గా తీర్చిదిద్దాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న మైనింగ్ యూనివర్సిటీలో అండర్ గ్రాడ్యుయేట్ (యుజి) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) కోర్సులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచే పీహెచ్డీ కోర్సులు ప్రారంభించాలనే ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజీసీ) తో చర్చలు జరిపి అవసరమైన అనుమతులు తీసుకోవాలని ఆదేశించారు.ఈ యూనివర్సిటీ నుంచి భవిష్యత్ భూశాస్త్రవేత్తలు, ఖనిజ నిపుణులు, పర్యావరణ శాస్త్రవేత్తలు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు” అని తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు.

### సిఎస్ఆర్ నిధులతో ప్రాజెక్ట్ ముందుకు

ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ నిర్మాణానికి అవసరమైన భారీ నిధుల సమీకరణ కోసం ఎన్. ఎం. డిసి, సింగరేణి, కోల్ ఇండియా సంస్థల ప్రతినిధులతో ఇప్పటికే చర్చించినట్లు మంత్రి తెలిపారు.వారి సిఎస్ ఆర్ ఫండ్ ద్వారా యూనివర్సిటీకి నిధులు మంజూరు చేసేలా సమన్వయం జరుగుతోందన్నారు. వచ్చే వారంలో ముఖ్యమంత్రిని కలిసి యూనివర్సిటీ నిర్మాణ ప్రణాళిక, నిధుల అంశాలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. అప్పటివరకు ఆర్కిటెక్ట్ డిజైన్‌లు, ఖర్చు అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

### 300 ఎకరాల్లో భవిష్యత్ శాస్త్రవేత్తల కేంద్రం

కొత్తగూడంలో 300 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబోయే ఈ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ, విద్యా%-%ఉపాధి రంగాల్లో నూతన దిశగా మారనుందని తుమ్మల అన్నారు.‘ఈ యూనివర్సిటీ తెలంగాణ విద్యా రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తుంది. ఇక్కడి నుంచి వేలాది మంది యువ శాస్త్రవేత్తలు తయారవుతారు. ఇది తెలంగాణకు గర్వకారణం అవుతుంది” అని మంత్రి అభిప్రాయపడ్డారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపనతో తెలంగాణ విద్యా రంగం కొత్త మైలురాయిని అధిగమిస్తుందని మంత్రి పేర్కొన్నారు.భూశాస్త్రం, పర్యావరణం, ఖనిజ సంపదల వినియోగం, వాతావరణ మార్పులపై పరిశోధనలో ఈ యూనివర్సిటీ ప్రముఖ కేంద్రంగా నిలుస్తుంది.మన భవిష్యత్ తరాలు ప్రకృతి వనరులను సంరక్షించేందుకు శాస్త్రీయ దృష్టికోణాన్ని అలవరుచుకుంటాయని తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

# మాజీ సర్పంచ్ తో పాటు 7 గురు పేకాటరాయుల్ల అరెస్ట్

కరీంనగర్/ చిగురుమామిడి/అక్టోబర్ 22(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని నవాబ్ పేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్ తో పాటు 7 గురు, ఇదే గ్రామానికి చెందిన ఠాకూర్ నరేందర్ సింగ్, ఠాకూర్ రాణా ప్రతాప్ సింగ్, మేకల రాజేందర్, బోయిని దుర్గయ్య, బోయిని ఎల్లయ్య, ధోనపాటి కృష్ణ రెడ్డి, గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంతో, పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి 7 గురిని పట్టుకొని,1770 నగదు స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సాయి కృష్ణ తెలిపారు.

# రోడ్డు భద్రత మన అందరి బాధ్యత

- జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలి
- మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు
- మణుగూరులో గిరిజన యువకుల కోసం డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు
- జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22 /అక్షరం న్యూస్

జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను పూడ్చాలని దానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....రహదారులపై గుంతలు పూడ్చే బాధ్యత ప్రతి శాఖకూ ఉందన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రావెల్ కట్టర్, వెట్ మిక్స్, మొబైల్ హాట్ మిక్స్ యూనిట్లు వినియోగించి అన్ని రహదారుల గుంతలను పూడ్చాలని ఆదేశించారు. దీనిపై జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షణ వహించాలని, తదుపరి సమీక్షా సమావేశం నాటికి రహదారులపై గుంతలు ఎక్కడా ఉండరాదని స్పష్టంచేశారు. భద్రాచలం పట్టణంలో రహదారులపై మార్కింగ్ లైన్లు వేయడంతో పాటు పాదచారుల పాత్‌వేలు ఏర్పాటు చేయాలని, పాత్‌వేపై దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్ వద్ద హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని, జైలుశిక్షలు విధించేలా చట్టపరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రవాణా శాఖ అధికారులు మణుగూరులో గిరిజన యువకుల కోసం డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి, వారికి శిక్షణతో పాటు లైసెన్సులు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణంలోని పాత బజార్, చిన్న బజార్ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్య అధికంగా ఉందని, దీనికి తగిన పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బీ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈ.ఈ. శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయలక్ష్మి, డీసీహెచ్ఓ రవిబాబు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ

- మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- మాదక ద్రవ్యాల నియంత్రనకు చైతన్యం కార్యక్రమం జిల్లా ఎస్పి: రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్ 22/అక్షరం న్యూస్

మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో అవగాహన కలపించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం, ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, మ్యూజిక్, డాన్స్, పరిశుభ్రత పై నెలకు ఒకసారి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

### మాదకద్రవ్యాల నివారణకు పటిష్టమైన చర్యల జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ.... జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు చైతన్యం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం ద్వారా మా దగ్గర నియంత్రణకు కాటన్ సెర్చ్ లు, సైకిల్ ర్యాలీలు వంటి కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను నష్టాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. తెలంగాణలోని మొట్టమొదటిసారిగా మా దగ్గర రవాణా చేస్తూ పట్టుబడిన వారికి పి అండ్ పి ఎస్ నమోదు చేయడం జరుగుతుందని, రానున్న రెండు వారాల్లో ఇది అమలులోకి వస్తుందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని అన్ని శాఖలు సమన్వయంతో మాదకద్రవ్యాలను నియంత్రణకు కృషి చేయాలని అన్నారు.సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దళితుల గృహసమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం సంతృప్తినిస్తోంది

- ఎమ్మెల్యే కూనంనేని చొరవతో తీరిన పాతకొత్తగూడెం దళిత కుటుంబాల సొంతింటికల
- పునరావాసకేంద్రానికి తరలింపుకు తెర
- పేదలకు గృహవసతి కల్పించడం నా బాధ్యత
- అధికారులు ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తిచేయించే భృతను విస్మరించ్చోద్దు
- దళితవాడలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22/అక్షరం న్యూస్: ప్రతీయేటా వర్షాకాలంలో శిథిలావస్థకు చేరిన తమ ఇండ్లను వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకునే పాతకొత్తగూడెం దళితవాడ కుటుంబాల కష్టాలకు స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెరదించారు. దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన ఈ కుటుంబాలకు తలదాచుకునేందుకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తానన్న హామీని అయన నిలబెట్టుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నిరుపేద దళిత కుటుంబాల సొంతిటి కల నెరవేర్చారు. పట్టణంలోని పాతకొత్తగూడెం పరిధిలోని దళితవాడ కుటుంబాలకు మంజూరు చేయించిన 26 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బుధవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనకు వచ్చిన కూనంనేనిని దళితకుటుంబాలతోపాటు పాతకొత్తగూడెం ప్రజలు ఘన స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ పేద కుంటుంబాలకు గృహవసతి కల్పించడం బాధ్యతగా స్వీకరించానని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలో అవస్థలుపడుతూ, వర్షాలు వస్తే పునరావాస కేంద్రాలకు తెరలివెళ్లే దళిత కుటుంబాల పరిస్థితి దయనీయమని, దీన్ని గతపాలకులు గుర్తించకపోవడం బాధాకరణమన్నారు. ప్రతి పేద కుటుంబం తలదాచుకునే సొంత ఇల్లు పొందే వరకు కృషిని కొనసాగిస్తానని, సొంతిల్లు నిర్మించి పేదలకు సామాజిక గౌరవాన్ని, విశ్వాసాన్ని నింపే దిశగా నిరంతరం శ్రమిస్తానని స్పష్టం చేశారు. దళితకుటుంబాలకు గృహావసతి కల్పించడం సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. నిర్మాణాలు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయించే బాధ్యత అధికారులదేనని, సంబంధిత బిల్లులు త్వరితగతిన జమచేయించాలని సూచించారు. శంకుస్థాపన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, కోడి మల్లేష్, రామారావు, గడ్డం వెంకటేశ్వర్లు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, భవాని, అధికారులు రవికుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాలు పిల్లల మానసిక,
# శారీరక వికాసానికి బలమైన వేదికలు కావాలి

- ప్రతి పాఠశాలను ఉత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ప్రాథమిక స్థాయి విద్యనే పిల్లల భవిష్యత్తుకు పునాది
- పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించాల జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22/అక్షరం న్యూస్

పిల్లల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. బుధవారం కొత్తగూడెం బాబు క్యాంపు ప్రాంతంలో ఉన్న పీఎం శ్రీ ప్రభుత్వ హై స్కూల్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మరియు భవిత కేంద్రాన్ని సందర్శించి పలు అంశాలను సమీక్షించారు. కలెక్టర్ మొదట పీఎం శ్రీ ప్రభుత్వ హై స్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, తరగతులను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల బోధనా విధానాలు, పాఠశాలలో లభ్యమవుతున్న సౌకర్యాలు, డిజిటల్ క్లాస్ రూమ్‌ల వినియోగం, స్మార్ట్ బోర్డుల ద్వారా పాఠ్యాంశ బోధన విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, వారు నేర్చుకుంటున్న విషయాలు, తమ భవిష్యత్తు లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. పదవ తరగతి గదిలోకి వెళ్లి ఆ సమయంలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టీవీలను ఉపయోగిస్తున్నారా వీటి ద్వారా పాఠ్యాంశాలు బోధిస్తున్న తీరు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఖాన్ అకాడమీలో విద్యార్థులను రిజిస్టర్ చేశారని ప్రధానోపాధ్యాయులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం శ్రీ పథకం కింద ప్రతి పాఠశాలను ఉత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని,ఈ పాఠశాలలు భవిష్యత్తులో దేశానికి మార్గదర్శకులుగా నిలిచే విద్యార్థులను తయారు చేయాలి అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను పెంపొందించేలా బోధన విధానాలను అవలంబించాలని సూచించారు.అలాగే పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మైక్రో లెర్నింగ్ కార్యక్రమాలు, సైన్స్ ప్రాజెక్టులు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో పోషకాహార మెనూ, మిడ్‌డే మీల్ నాణ్యత, పిల్లల ఆరోగ్య రికార్డులు కూడా పరిశీలించారు.

### పిల్లలకు పాఠశాలపై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతులు ఉపయోగించాలి

బాబు క్యాంపులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడ విద్యార్థులతో మాట్లాడి వారి చదువు, ఆటలు, శ్రద్ధల గురించి తెలుసుకున్నారు. చిన్న పిల్లలలో పాఠశాలపై ఆసక్తి పెంచేలా ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతులు ఉపయోగించాలని సూచించారు. ప్రాథమిక స్థాయి విద్యనే పిల్లల భవిష్యత్తుకు పునాది అన్నారు. అందుకే ఈ దశలో విలువాధారిత విద్య అత్యంత ముఖ్యం అని ఆయన తెలిపారు.

అనంతరం భవిత కేంద్రం ను సందర్శించి, అక్కడ జరుగుతున్న పిల్లల సంపూర్ణ అభివృద్ధి కార్యక్రమాలు, తల్లిదండ్రుల అవగాహన సమావేశాలు, శిశు సంరక్షణ పథకాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారుల ఆరోగ్య పరీక్షలు, బరువు కొలతలు, పోషకాహార పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు. భవిత కేంద్రం ద్వారా తల్లి-శిశు ఆరోగ్య పరిరక్షణ, పిల్లలలో మానసిక-శారీరక వికాసం సాధించడానికి ప్రభుత్వ పథకాలు సమర్థంగా అమలు కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయురాలు నీరజ, బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# జిల్లా వ్యాప్తంగా మోడల్ యూనిట్లను స్థాపించాలి

- చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపుల ఎంపిక
- లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలి...
- ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాలలో సభ్యురాలు అయి ఉండాలి...
- రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయాలి జిల్లా కలెక్టర్: జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22/ అక్షరం న్యూస్

లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా రైతులకు ఆర్థిక లాభాలు సాధించాలనీ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బుధవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏపీ.ఎం.లు మరియు సీసీల తో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, నాన్ పర్ఫామెన్స్ రుణాలు (ఎన్.పి.ఎ), లైవ్‌హుడ్ యూనిట్ల ఏర్పాటు, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం, మహిళా సమాఖ్య గ్రూపుల ఏర్పాటు మరియు వెదురు సాగు వంటి ప్రధాన అంశాలపై సమగ్ర చర్చ జరిగింది. ఈసందర్భంగా జిల్లా

కలెక్టర్ మాట్లాడుతూ....జిల్లాలోని అన్ని రుణ బకాయిలను ప్రణాళికాబద్ధంగా వసూలు చేయడం అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రతి మండలంలో రుణాల స్థితి, ఏ ఊరిలో ఎక్కువ బకాయిలు ఉన్నాయో గుర్తించి, వివిధ నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రుణాల వసూళ్ల కోసం వారికి చివరి అవకాశం గా యూనిట్లను స్థాపించి , సంబంధిత యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని రుణ రికవరీకి ఉపయోగించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించమని సూచించారు. జిల్లా వ్యాప్తంగా లైవ్‌హుడ్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, వాటి కోసం అవసరమైన స్థలాలను గుర్తించమని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచించిన విధంగా, చేపల పెంపకం, కౌజు పిట్టల పెంపకం, మేకల పెంపకం, నాటు కోళ్ల పెంపకం వంటి యూనిట్లను ఒకే షెడ్‌లో నిర్వహించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. సమగ్రత వ్యవసాయం ద్వారా, రైతులు మరియు స్వయం సహాయక సంఘాలు అధిక ఆర్థిక లాభాలను పొందగలవని ఆయన స్పష్టం చేశారు. రాబోయే 15 రోజులలో, మొదటి ఐదు రోజుల్లో జిల్లా స్థాయిలో ఒక మోడల్ యూనిట్‌ను, తరువాతి ఐదు రోజుల్లో ప్రతి ఏపిఎం లు మండలంలో ఒక యూనిట్‌ను, చివరి ఐదు రోజుల్లో ప్రతి సీసీలలు మోడల్ యూనిట్లను స్థాపించమని కలెక్టర్ ఆదేశించారు. ఈ విధంగా, అన్ని మండలాల్లో సమానమైన అభివృద్ధి, సమగ్రత వ్యవసాయ విధానాల ప్రాథమిక నమూనాలు రూపొందించబడతాయి.

### అక్టోబర్ మోసం చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొర్రమీను చేపల పెంపకం యూనిట్ల స్థాపన

అక్టోబర్ మోసం చివరి నాటికి జిల్లా వ్యాప్తంగా 100 కొర్రమీను చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు మహిళా సమాఖ్య గ్రూపులను గుర్తించి వారికి రుణ సహాయం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని పత్రాలను బ్యాంకులకు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు 4.50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని చేపల పెంపకంతో పాటు కౌజు పిట్టలు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపట్టడం ద్వారా అధిక లాభాలు గరించవచ్చని ప్రణాళికాబద్ధంగా వివరించారు. మహిళా సమాఖ్య సంఘాల కొత్త గ్రూపుల ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు త్వరితంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. కిషోర్ బాలికలు నుండి పెద్ద మహిళల వరకు ప్రతి ఒక్కరు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉండేలా చూడాలని, మహిళలకు సంబంధించిన సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించమని ఆదేశించారు. సంఘాలలో గ్రూపు సభ్యులుగా ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి జిల్లావ్యాప్తంగా ఉన్న సర్ప్ ఏపీఎంలు, క్లస్టర్ కోఆర్డినేటర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం




పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/సుజాతానగర్/ అక్టోబర్ 22/ అక్షరం న్యూస్‌బీ సుజాతనగర్ మండలంలోని మంజిత్ కాటన్ మిల్లులో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సీతారాములు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు రైతులు పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు.ప్రత్తి 8-12 తేమశాతం వుండేవిధంగా తీసకొచ్చి 8110=00 రూపాయల ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, గ్రంథాలయ కమిటీ చైర్మన్ వీరబాబు, మార్కెట్ కమిటీ అధికారులు, సిసిఐ అధికారులు, అధికారులు, అనధికారులు, మండల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధినిచ్చే నిర్మాణాలు పూర్తిచేసేవరకు విశ్రమించను

- విమానాశ్రయ స్థల సేకరణ, ఇండస్ట్రియల్ పార్కు, స్టేడియంకు స్థలం కేటాయించాలి
- కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవ తీసుకోండి
- వేర్ హౌస్ గోడౌన్లు, ఆటో నగర్ నిర్మాణాలకు సహరించాలి
- జిల్లా కలెక్టర్ తో పలుఅంశాలపై సుదీర్ఘ చర్చ జరిపిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ : జిల్లా కేంద్రంలో ప్రతిపాదనలో వున్నా విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి స్థలసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా కలెక్టరును కోరారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తో మంగళవారం రాత్రి కలెక్టర్ కార్యాలయంలో కూనంనేని భేటీ అయ్యారు. నియోజకవర్గానికి, జిల్లాకు సంబందించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఇండస్ట్రియల్ పార్కు, క్రీడా స్టేడియం నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతులు లభించాయని, స్థలం సమస్య తలెత్తకుండా చొరవతీసుకోవాలని కలెక్టరును కోరినట్లు కూనంనేని తెలిపారు. వీటి నిర్మాణాలకు ప్రభుత్వ స్థలాలను పరిశీలించి కేటాయించాలని, అదేవిధంగా వేర్ హౌస్ కార్పొరేషన్ గౌడౌన్ల నిర్మాణంకోసం 10 ఎకరాల స్థలం మంజూరు చేయాలనీ, ఆటో నగర్ కోసం అందుబాటులో ఉన్న ఖాళీస్థలాలు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కేంద్రీయ విద్యాలయం త్వరితగతిన ప్రారంభించేందుకు చొరవతీసుకోవాలని , స్థల కేటయింపులకు సంబందించిన జిల్లా కలెక్టరుకు లేఖలు అందించడం జరిగిందని, ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు లేఖలు అందించి వత్తిడి తెస్తున్నట్లు కూనంనేని వివరించారు. విమానాశ్రయం, ఆటో నగర్, ఇండస్ట్రియల్ పార్క్, స్పోర్ట్స్ స్టేడియం, కేంద్రీయ విద్యాలయం, వేర్ హౌస్ గోడౌన్ల నూతన భవనాలతో కొత్తగూడెం నియోజకవర్గం, అదేవిధంగా ఈ జిల్లా మహానగరాల సరసకు చేరుకుంటుందని కూనంనేని తెలిపారు. యువతకు ఉపాధినిచ్చే నిర్మాణాలు పూర్తిచేసేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు.

## బీజేపీ మండల ఉపాధ్యక్షులు సూరత్ సుదర్శన్ మృతి పార్టీకి తీరని లోటు కుంజా ధర్మా




భద్రాద్రి కొత్తగూడెం/భద్రాచలం/ అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :

ఇటీవల అక్టోబర్ 11న కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ మరణించిన బీజేపీ భద్రాచలం మండల ఉపాధ్యక్షుడు శ్రీ సూరత్ సుదర్శన్ (77) సంతాప సభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీ కుంజా ధర్మా నివాసంలో జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీ కుంజా ధర్మా మాట్లాడుతూ "శ్రీ సుదర్శన్ బిపిఎల్ కంపెనీలో పనిచేసి, రిటైర్ అయిన తరువాత పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో బీజేపీలో చేరి గత పదేళ్లుగా క్రమశిక్షణతో సేవలందించారు. ఆయన వయసు 77 ఏళ్లైనా ప్రతి పార్టీ కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషించారు. గత ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ ఎన్నికల్లో పార్టీ తరఫున కష్టపడుతూ, యువకులకు క్రమశిక్షణ, నిబద్ధతకు ఆదర్శంగా నిలిచారు," అని తెలిపారు.అలాగే ఆయన కుటుంబానికి పార్టీ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని, సుదర్శన్ నిబద్ధత ప్రతి కార్యకర్తకు ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.సంతాప సభలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, ములిశెట్టి రామ్మోహన్ రావు, పీసీ కేశవ్, దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అల్లాడి వెంకట సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, దురుసోజు పాండురంగ చారి, రామాచారి, డాక్టర్ పి పాపాయ్య, టైలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో మైనార్టీలు ముందుకు సాగాలి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 22/ అక్షరం న్యూస్ :

స్థానిక రాజపేట కాలనీలో భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మహిమూద్ ఖాన్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాబోయే ఎన్నికలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా చైర్మన్ మహిమూద్ ఖాన్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు రాజకీయాలలో కలిసికట్టుగా పని చేయాలని స్థానిక సమస్యలపై ముందడుగు వేయాలని ముస్లిం మైనార్టీల సమస్యలపై పోరాడాలనీ. నిరుపేద ముస్లింలకు అందవలసిన ప్రభుత్వ పథకాలు అర్హులైన ముస్లిం మైనారిటీలకు అందేలా చూసుకోవాలనీ భద్రాచలం మండల కమిటీ సభ్యులకు తెలియజేశారు. భద్రాచలం నియోజకవర్గం లోని ముస్లిం మైనారిటీ లందరికీ అందుబాటులో ఉంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లోని ప్రతి ముస్లిం మైనారిటీ సభ్యులు కార్యకర్తలు సభ్యులుగానే కాకుండా మైనారిటీ కమ్యూనిటీ ని కాపాడే సైనికులు కావాలని తెలియజేశారు.రాబోయే రోజులలో మహిళలకు రాజకీయాల్లో ముందుకు నడిచి మైనార్టీ ముస్లిం మహిళల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ముందుకు నడవాలని. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ మహిళా శక్తిగా కీర్తిస్తూ మైనార్టీలకు పెద్దపీట వేశారని ఒంటరి మహిళలు. వితంతు మహిళల కొరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పలు చేయూత కార్యక్రమాలు అందిస్తుందని మహిళల ముందడుగు వేస్తూ ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ గౌరవ అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్.అధ్యక్షులు అలీమ్. కార్యదర్శి ఎస్కే.ఖాశింపాష. ఉపాధ్యక్షులు ఎండి అలీ. సహాయ కార్యదర్శి ఎస్కే సైరుద్దీన్. ఎండి.యాకుబ్. సీనియర్ నాయకులు ఎస్కే మస్తాన్ వలి. సయ్యద్ యాకూబ్ పాషా. షేక్ తాజు.మహిళా కార్యకర్తలు సయ్యద్ నసీమా. షేక్ ముంతాజ్. సయ్యద్ నౌషా. షేక్ సాహెరా. షేక్ రిజ్వానా. ఎస్ కే నజీమా.

## చదువుల తల్లి సరస్వతి నలజాల లిఖిత కి లాప్టాప్ ను బహుకరించిన పట్టణ పోలీస్ ఎస్సైలు, వ్యాపారస్తులు...



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 22 /అక్షరం న్యూస్:

పట్టణంలోని రామాలయం టెంపుల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు భద్రాచలం వాస్తవ్యులు నలజాల శ్రీను కుమార్తె నలజాల లిఖిత కి కె ఎల్ ఆర్ కాలేజ్ నందు బీటెక్ మొదటి సంవత్సరం ఉచితంగా సీట్ వచ్చిన సందర్భంగా పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ( ఎస్ ఐ) సతీష్ , శ్యామ్, టెంపుల్ వర్తక సంఘ సభ్యులు ధనకొండ రాఘవయ్య , సతీమణి వెంకట దుర్గా, ధనకొండ ప్రసన్న కుమార్, మహ్మద్ జిందా, పుల్లగిరి నాగేంద్ర బాబు చేతుల మీదుగా లిఖితకు లాప్టాప్ ను అందజేయడం జరిగింది.లాప్టాప్ ను అందజేసినందుకు పట్టణ ఎస్సైలకు మరియు పట్టణ ప్రముఖులకు నలజాల లిఖిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి సిఐ సుబ్బారెడ్డి




ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 22(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలో పోత్కపల్లి గ్రామంలో పోలీస్ అమరవీరుల సస్మానార్థ0 ఎస్సై ది కొండా రమేష్ ఆధ్వర్యంలో కోవత్తులతో భారీగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ముఖ్య అతిథులు హాజరయ్యారు ఈ సందర్భంగా గ్రామ ఆటో యూనియన్ గ్రామ ప్రజలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం పెద్దఎత్తున పోలీస్ అమరవీరుల కు ఘనంగా కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేవని పోలీస్ అమరవీరుల సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజారక్షణ అంకితభావంతో పనిచేయాలని విధి నిర్వహణలో అమరులైన పోలీస్ త్యాగాలు మనకు స్ఫూర్తి అన్నారు పగలు రాత్రి తేడా లేకుండా సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ అవసరమైతే ప్రాణం త్యాగం చేయడానికి కూడా పోలీస్ వెనకాడరని కొనియాడారు తీవ్రవాదం ఉగ్రవాదం మతతత్వం ధోరణిలో సంఘవిద్రోహ శక్తులు పాల్పడుతున్నాయని అలాంటి శక్తుల్ని ఎదుర్కొంటూ ఎందరో పోలీసు సోదరులు వీరమరణం పొందారని పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేని పోలీసుల అమరత్వం నుంచి స్ఫూర్తిని ప్రేరణ పొందుతున్నామన్నారు పోలీస్ అంటేనే పట్టుదల ఓర్పు సహనానికి శాంతి భద్రతలు కాపాడేందుకు చేసే కృషి మరువలేనిదని అన్నారు అనంతరం అమరవీరుల స్మరణార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ ఏ ఎస్ ఐ కిషన్ రాగిడి శ్రీనివాసరెడ్డి శనిగరపు రమేష్ వంగ శ్రీనివాస్ యాదవ్ పుల్లూరు పృధ్వీరాజ్ రెడ్డి రజనీకాంత్ రాహుల్ గౌడ్ రంగు ఆనంద్ గౌడ్ తోపాటు ఆటో యూనియన్ సభ్యులు. గ్రామ ప్రజలు పోలీస్ అధికారులు వారీగా పాల్గొన్నారు



# ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం

- దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు
- అమృత్ పథకంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం
- పైపులైన్లు, భారీ నీటినిల్వ ట్యాంకుల నిర్మాణం వేగవంతంగా జరుగుతోంది

అమృత్ పథకం నిర్మాణాలను పరిశీలించిన కొత్తగూడెంలో ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం / అక్టోబర్ 22/ అక్షరం న్యూస్‌బీ అమృత్ 2.0 పథకంతో కొత్తగూడెం పట్టణ త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం లభించబోతోందని, పథకం నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. రామవరం, సన్యాసి బస్తి, రైటర్ బస్తి, రేగళ్ల పైపులైన్, నాగయ్య గడ్డలో నిర్మిస్తున్న భారీ నీటినిల్వ ట్యాంక్ ప్రాంతాల్లో పర్యటించి నిర్మాణాలను పర్యవేక్షించారు. పైప్ లైన్ల ఏర్పాటుతో దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పట్టణ త్రాగునీటి సమస్య పరిస్కారంకోసం అమృత్ పథకంలో రూ.124 కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో సూర్యోదయ స్కూల్ రోడ్డులో, రామవరం నాగయ్యగడ్డ ఏరియాలో,



పాతకొత్తగూడెం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లవద్ద భారీ నీటి ట్యాంకుల నిర్మాణం జరుగుతోందని, మోటార్లు, అదేవిధంగా ట్యాంకుల అనుసంధానంగా 160 కిలోమీటర్ల మేర పైపులైన్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. నిర్మాణం పనులు తుదిదశకు చేరుకున్నాయన్నారు. పట్టణం ప్రధాన రహదారులు, బస్తీల్లో పైపులైన్ల నిర్మాణంతో ధ్వంసమైన రోడ్లను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకున్నామని, ఇప్పటికే పునర్నిర్మాణపనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు కంటితుడుపు చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు తగిన ప్రణాళికతో ముందుకుపోతున్నామన్నారు. అనంతరం పాతరామచంద్ర కళాశాలల సమీపంలో అంబెడ్కర్ భవన్ నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, సిపిఐ నాయకులు కంచర్ల జమలయ్య, అధికారులు శ్రీనివాస్, రవికుమార్, నాగేంద్ర, రాంప్రసాద్, శ్రీకాంత్, ఉదయ్, సిపిఐ నాయకులు సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, గోపికృష్ణ, పాటి మోహన్, జహీర్, పెయ్యల రంగారావు, శంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలి

- **నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాలనురవాణా చేసే వ్యక్తుల సమాచారం అందించండి**
- **మత్తుకు బానిసలైన యువత భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారూ మణుగూరు డిఎస్పీ : రవీందర్ రెడ్డి**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్ 22/అక్షరం న్యూస్‌బీ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పిలుపు మేరకు నవంబర్ 15వ తేదీ వరకు జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం-డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాలలో భాగంగా బుధవారం మణుగూరు సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సురక్షా బస్టాండ్ మరియు ఆర్టీసీ బస్సులు, పరిసర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ స్కానర్ ద్వారా తనిఖీ చేశారు. ప్రభుత్వ నిషేదిత గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడకుండా అక్రమ రవాణాను అడ్డుకోవడంలో భాగంగానే ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసులు చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా చేసే వారి సమాచారం అందించి భాద్యత గల పౌరులుగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని అన్నారు. మత్తుకు బానిసలై యువత తమ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని తెలిపారు. ఎవరైనా నిషేదిత గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ గానీ, విక్రయిస్తూ గానీ పట్టుబడితే అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని, అవసరమైతే ఉన్నతాధికారుల అదేశాలతో పీడి యాక్టులను కూడా నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై నగేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో విల్ చైర్ కావాలంటే

# ఆధార్ కార్డ్ ఇవ్వాలంటా ...

- ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసు ప్రవర్తన ...
- ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కరవు ఇబ్బందులు పడుతున్న రోగులు...
- సరైన వసతులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అందించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమే....
- అపరిశుభ్రంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం....
- నిద్రావస్థలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/ అక్టోబర్. 22/అక్షరం న్యూస్:

వివిధ రోగాలతో, వ్యాధులతో బాధపడుతున్న ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్తగూడెం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి నేడు సదుపాయాల లేమితో చిన్న పాటి రోగాలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు కొత్త రోగాలు తెచ్చి పెట్టే భయానక అనుభవంగా మారుతోంది. వైద్య సిబ్బంది రోగులకు చికిత్స అందించడం, మందులు, ఆసుపత్రిలో శుభ్రత, శుద్ధి చేసిన నీరు వంటి ప్రాథమిక వసతులు కూడా సరిగ్గా లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ స్థానికులు వాపోతున్నారు. ప్రమాద స్థితిలో తీసుకువచ్చే రోగులను చేర్చి అత్యవసర ప్రథమ చికిత్స అందించడంలో ఆలస్యమవుతోందనీ , ఆసుపత్రి పారిశుధ్య సిబ్బంది లేకపోవడం వలన ఆసుపత్రి ప్రాంగణం అపరిశుభ్రంగా మారిందనీ , పేరుకే ప్రభుత్వం ఉచిత వైద్యం ఇస్తుందనే కానీ వసతులు లేక చికిత్స పొందడం కష్టమైపోతోంధని, పేదల ఆరోగ్యాన్ని రక్షించే ప్రభుత్వ ఆసుపత్రి ఇప్పుడు వైద్యాధికారుల నిర్లక్ష్యానికి బలైపోతోందని, ఇక్కడి సమస్యలు కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడం విస్మయానికి గురిచేస్తోందని ఇక్కడికి వచ్చే రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి లక్షలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రిలకు వచ్చి అరకొర సదుపాయాలు ఉన్నా వైద్యం సమయానికి అందినా అందకపోయినా ఇక్కడే ఉండి తమ



విలువైన ప్రాణాలను పణంగా పెట్టే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా పేదల ఆరోగ్యం కోరకు ప్రభుత్వ ఆసుపత్రులకు నిత్యం కోట్లు ఖర్చుపెడుతున్న ...అధికారుల నిర్లక్ష్యం, ఉదాసీనత వల్ల పేదోడికి అందాల్సిన వైద్యం పక్కదారి పడుతోంది .

### ఆసుపత్రిలో విల్ చైర్ కావాలంటే ఆధార్ కార్డు కావాలంటా ....

కొత్తగూడెం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది దురుసు ప్రవర్తన ...రోగులకు ఇబ్బందిగా




మారింది. ఒక సందర్భంలో ఒక మహిళకు కాలికి గాయమై నడవలేని స్థితిలో కొత్తగూడెం ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వచ్చిన కుటుంబసభ్యులకు చేదు అనుభవం ఎదురైంది. నడవలేని స్థితిలో ఉన్న మహిళను ఆసుపత్రిలో చేర్పించేందుకు వచ్చిన కుటుంబసభ్యులకు సిబ్బంది విరిగిన విల్ చైర్ ఇవ్వడంతో మహిళను ఆసుపత్రి అత్యవసర విభాగంలోకి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులు పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చిందనీ కుటుంబసభ్యులు ఆవేదన వెళ్లగక్కారు. అలాగే కాలు విరిగి నడవలేని మరో యువకుడిని ఆసుపత్రిలోకి తీసుకెళ్లేందుకు అతని స్నేహితులు ఆసుపత్రి సిబ్బందినీ విల్ చైర్ కావాలని అడగ్గా వారు ఆధార్ కార్డు కానీ మీ మొబైల్ ఫోన్ ను ఇక్కడ హామీగా పెట్టీ విల్ చైర్ తీసుకెళ్ళండి అని దురుసు సమాధానం ఇవ్వడంతో చేసేది లేక యువకుడి ఆధార్ కార్డు ను సమర్పిస్తేనే విల్ చైర్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు.

### పరికరాలు కొత్తవే కానీ ఉపయోగించరూ.. దుమ్ము పట్టి పోవాల్సిందే

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల విలువైన ఆధునిక వైద్య పరికరాలు కొనుగోలు చేసి ఆసుపత్రికి అందించినా అవి ఉపయోగం లేకుండా దుమ్ము పట్టిపోతున్నాయనీ , ఆసుపత్రిలోనీ గదులలో కొత్త విల్ చైర్, స్ట్రేచర్లు ఉన్నా ఉపయోగించక పోవడంతో అవి కాస్త దుమ్ము , తుప్పు పట్టి పోతున్నాయనీ, వాటిని ఉపయోగంలోకి తెచ్చేందుకు సంబంధిత అధికారుల నిర్లక్ష్యం

కనబడుతోందనీ ఆసుపత్రికి వచ్చిన రోగులు వాపోతున్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత.....సరైన వసతులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం అందించడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమేనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, అవసరమైన సిబ్బంది నియామకాలు, పరికరాల మరమ్మతులు, అస్పత్రి ప్రాంగణం పూర్తి శుభ్రతా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.




### కంపు కొడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం ...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా నడుస్తున్న కొత్తగూడెం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో చెత్త , ఆసుపత్రిలో రోగులకు వైద్యం




అందించిన మెడికల్ వెస్టేజ్ తో పరిసరాలు కంపు కొడుతున్నాయనీ, ప్రధాన ఆసుపత్రిలోని టి హబ్ పక్కన రోజు ఆసుపత్రిలో ఉపయోగించే ప్రతి మెడికల్ వెస్టేజ్ ను కవర్లలో చుట్టి చెట్లకిందే పడేయడంతో అక్కడి వాతావరణం కాలుష్యమవడమే కాకుండా , ఆసుపత్రికి వచ్చే రోగులకు లేనిపోని కొత్త రోగాలు తెచ్చి పెట్టడమే కాకుంగా , అవి వెదజల్లే దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబసభ్యులు వాపోతున్నారు. అంతే కాకుండా ఆసుపత్రిలో సరైన సెక్యూరిటీ సిబ్బంది లేకపోవడంతో విధి కుక్కల వల్ల ఆసుపత్రికి వచ్చే రోగులు భయాందోళనకు గురవుతున్నారూ. అందుకే ప్రజల డబ్బుతో కొన్న పరికరాలు వాడకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే ఆసుపత్రిలో ఉపయోగించే పరికరాలను మరమ్మతులు చేయించి ఆసుపత్రికి వచ్చే రోగుల సౌకర్యార్థం వినియోగంలోకి తేవాలనీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609